# సూరదాద

బంజారా సంస్కృతి–సాంప్రదాయాలు



# SURADADHA

A Reflection of Banjara Culture


అర్చన బాదావత్

Archana Badavath

# SURADHADHA

Archana Badavath
B.
TGSWRDC, Nizamabad.

School of
Emerging Writers

We sincerely thank

Dr. ALAGU VARSHINI

Secretary, TGSWREIS

| | | |
|---|---|---|
| Book Title | : | Suradhadha |
| Author | : | Archana Badavath |
| Editor | : | Dr. K. Sandhya Deepthi |
| ISBN | : | |
| First Edition | : | 2024 |


Copyright© **Archana Badavath**

The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**

Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

The 100 A.M. Project
SCHOOL OF
EMERGING WRITERS
TGSWRDC, Nizamabad
www.schoolofemergingwriters.com
schoolofemergingwriters@gmail.com/ 98495 47239

# భూమిక

తరాలు తరల్లా మారుతున్నాయి. తెగలు తెగువలు చూపుతున్నాయి. నాడు ఎవరికి తెలియని నా బంజార తెగ నేడు మీ ముందు ముత్యంలా మెరవబోతుంది. కనుమరుగైపోతున్న నా తెగ సంప్రదాయాన్ని సాంస్కృతిని ముందు తరాలకు అందించి చరిత్ర పుటల్లోకి ఎక్కించి బావి తరాలకు బాధ్యతను అప్పగించడమే నా ఈ సూరదాద ఉద్దేశ్యం.

ఒక్కొక్క పండుగకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. అందరికి ఆకర్షణీయంగా ముందుకు సాగుతుంది. బంజారా జాతి దసరా పండుగ జరుపుకునే తీరు, బంజారా జాతి సంస్కృతి, సంప్రదాయానికి నిదర్శనంగా నిలుస్తుంది. సూరదాద జీవిత చరిత్ర, కోరిన కోరికలు తీరుస్తూ, అందరి మనస్సును మెచ్చిన దేవుడిలా, గడప గడపకు పూజలు అందుకుంటూ తన మహిమను చాటడం, తన సాహిత్య రచనకు పునాది.

సీత్లా, తీజ్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ... సమాజంలో బంజారా జాతి సంప్రదాయం, ప్రేమ ఆప్యాయతను అనురాగాలు చాటి ఎంతో ఉన్నత స్థానంలో నిలబడగల స్థాయి ఉందని భావించవచ్చు.

ప్రాచీన కాలంలో సంచార జాతిగా తమ జీవన విధానాన్ని గడుపుతూ నేటి సమాజంలో తాండలుగా ఏర్పడి జాతి గురువుల జ్ఞాన బోధన, సన్మార్గంలో నడవాలని జాతి గొప్పతనానికి ప్రతీక.

ముఖ్యంగా బంజారా వస్త్రాలంకరణను చూస్తే వారిలో ప్రత్యేక కళా నైపుణ్యం దాగివుందనీ తెలుస్తుంది. ప్రకృతిలో ఉన్న రంగుల హరివిల్లువంటి వస్త్రాధారణ. ఆహార నియమావళి సమాజానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

"ఆచార వ్యవహారాలకు సంస్కృతి, సంప్రదాయానికి నిదర్శనం. నా బంజారా జాతి జనులు" అని గొప్పగా చాటి చెప్పగలను.

"ఒకే మాట – ఒకే బాట"

– అర్చన బాదావత్

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

EDITOR:
Dr. N. Padmamma
Ms. K. Anitha
Ms. Rukmabai

# Editor's Acknowledgement

Offering my heartfelt thanks to Archana Badavath , TGSWRDC, Nizamabad for offering her unceasing support in adeptly editing this work. My sincere thanks to Emmadishetty Gowthami, Graphic Designer, Nizamabad for patiently engaging in type setting and designing process and Alluri Krishna Prasad Garu, Paramount Publishers, Hyderabad for offering timely help with the allotment of ISBN's and also bringing out the printed version of the book. I appreciate for helping the short stories improvise her ideas into wonderful sketches in the book. I specially thank Ms. K. Lavanya, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank all my colleagues for extending their support towards all the reading and writing programs at the college.

I thank the following esteemed officials at the Head Office, TSWREIS, Hyderabad for their warm support, effective feedback and direction at every phase of the book publishing process and making the journey smooth for our young and upcoming authors — Chandrakanth Reddy Sir for patiently listening to us and giving their valuable time and inputs which helped us immensely to kickstart the writing activities, Dr. A. Bhanuprasad, for proficiently guiding us in overcoming lags and to speed up the publishing process, Muhammed Hussain Garu, for taking interest and introducing me to one of the best artists, Lingaraju Sir. My cordial thanks to Mr. Varun Sharma for showing earnest enthusiasm towards understanding the intellectual and creative contexts of student community and Dr. Pavani Ayinampudi for continually sharing and reflecting through her own poetic journeys; reinforcing a worthwhile literary engagement. I owe my sincere thanks to Government of Telangana for supporting literary projects as these which remain a cornerstone of scholarly repertoire and exchange.

My deep gratitude goes to Sri.D. Ronald Rose, Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects as we look forward to create an extensive creative expression among students — also for the the smooth execution of 100 A.M. project and supporting School of Emerging Writers at TSWRDC, Nizamabad.

Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

## బంజారా ధర్మ గురువులు :

భారతదేశ చరిత్ర, సంస్కృతి ఒకవైపు, సంప్రదాయాలు ఒకవైపు. ప్రధానంగా బంజారా తెగ జీవన విధానం, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, వారి పూర్వీకుల జీవన అనుభవాలతో ముడిపడి ఉంటుంది. బంజారాలు, సుగాలీలు, లంబాడాలు ఇలా అనేక రకాలుగా పిలువబడే వీరు రాజస్థాన్‌కు చెందిన రాజవంశీయులు. వెయ్యేండ్ల క్రితం మహమ్మదీయుల అరాచకాలకు బలై దేశంలో నలు దిక్కులకు పోయి సంచార జీవనం సాగించేవారు. ఒక మహాత్ముడు మహోన్నతమైన ఆలోచనతో లంబాడీల సంస్కృతి కాపాడడం కోసం తాండాలను తమ నివాసాలుగా మార్చాడు. వారు మరెవరో కాదు బంజారా జాతిని జగృతపరచినటువంటి ధర్మగురువులైన



**శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్.**

బంజారా ప్రజల నోట పిలువబడే సేవాభాయ. బంజారా ప్రజల జీవితాలలో జీవన జ్యోతిగా నిలిచాడు. బంజారాలది ప్రాచీన సంస్కృతి. అడవులలో పశువుల పోషణ వీరి జీవన ఆధారంగా ఉండేది. ప్రతి ఒక తండాకు వెళ్ళి బంజారా ప్రజలను చైతన్యపరచి అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారు. వారికి విద్యా ప్రాధాన్యతను తెలిపాడు. చిన్న వయస్సులోనే సంకల్పంతో జగదాంబమాతా (దుర్గామాత) అనుగ్రహంతో తపశక్తి పొంది తన భక్తి భావాన్ని చాటిచెప్పి, బోధన, హిత బోధన చేస్తూ ప్రజలను చైతన్య పరిచిన ధర్మగురువు.

ఈనాడు ప్రతి ఒక ఊరిలో తన జయంతిని జరుపుకుంటారు. ప్రతి కార్యక్రమము తన నామంతోనే మొదలుపెడతారు. "జైజై సేవాలాల్" ప్రతి ఇంట, ప్రతి నోటా పలుకబడుతుంది. నాటి నుండి నేటి వరకు ప్రజలు తన బాటను మరువలేదు.

❖ ❖ ❖

సంత్ సేవాలాల్ శ్రీశ్రీ మహరాజ్ దూరమైన తరువాత బంజారా ప్రజలకు తోడునీడగా రామ్‌రావు మహరాజ్ నిలిచారు. అన్ని రంగాలలో బంజారా ప్రజలు ఉండేటట్టు వారిని ప్రోత్సహించారు.



**శ్రీశ్రీశ్రీ రామ్‌రావ్ మహారాజ్**

బంజారా ప్రజలకు కులదేవత అయిన జగదాంబ భవాని ఆలయాలను కట్టించాలని ప్రతి ఒక్క తాండాలను ప్రోత్సహించారు. శ్రీశ్రీ రామ్‌రావ్ మహరాజ్ చిన్ననాటి నుండే జగదాంబ భవానిపై భక్తిని పెంచుకున్నాడు. తను జీవించి ఉన్నంతకాలం పాలు, పండ్లతోనే జీవించేవాడు. పూర్తి చైతన్యం వైపు బంజారా ప్రజలను అభివృద్ధికి కృషి చేశాడు. శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఎంచుకున్న మార్గాన్నే రామ్‌రావ్ మహరాజ్ ఎంచుకున్నారు. తన జీవితం మొత్తం పెళ్ళి చేసుకోకుండా బ్రహ్మాచారిగా ఉండిపోయాడు. బంజారా ప్రజలను తన కన్నబిడ్డలుగా భావించి వారి ఎదుగుదలకు పునాదులు వేశాడు. బంజారా ప్రజల గుండెల్లో మహరాజ్‌ల నిలిచాడు. తను మరణించినా, ప్రజల మనస్సుల్లో ఈనాటికి కూడా చెదిరిపోకుండా మహాత్ముడిగా నిలిచాడు.

ఈనాడు బంజారా ప్రజలు ఇంత ప్రగతిబాటలో నడుచు కుంటున్నారంటే ఇంతగా అభివృద్ధి చెందారంటే దానికి కారణం, ఈ ఇద్దరి మహాత్ముల బోధనలే. ఈ ధర్మగురువులు బంజారా ప్రజల గొప్ప నాయకులుగా నిలిచిపోయారు. ప్రతిఊరిలో సేవాలాల్ మహారాజ్ గారు మరియు రామ్‌రావ్ మహారాజ్ దేవుడిలా కొలవబడుతున్నారు. వారిద్దరి ఆశీస్సులు తమపై ఎప్పటికి ఉంటాయని ప్రతి ఒక్కరు నమ్ముతారు. ప్రతి పండుగకు బంజారా కులదేవత అయిన జగదాంబ పేరుని స్తుతిస్తారు. తరువాత ఇద్దరి మహాత్ముల నామాలతో స్తుతిస్తారు.

జై జగదాంబ భవానికి జై...

జై సంత్ సేవాలాల్ మహారాజ్‌కి జై...

జై సంత్ రామ్‌రావ్ మహారాజ్‌కి జై...



**మేఘావత్ సూరదాద**

సేవాలాల్ మహారాజ్, రామ్‌రావ్ మహారాజ్ గొప్ప మహాత్ములుగా కొలువబడుతున్నారు. ఈ మహాత్ముల లాగానే దేవుడిలా కొలవబడుతున్న సురదాద మదుల్‌తాండ, మం॥ ధర్పల్లి, జి॥ నిజామాబాద్, తెలంగాణ రాష్ట్రంలో నివసించేవాడు. ఒక తాండకే అతను పరిమితమయ్యారు. తను జీవించి ఉన్నప్పుడు కూడా ఎందరివో ప్రాణాలను కాపాడారు. ప్రజలకు మంచి నాయకుడిలా నిలిచారు. ఈనాడు వెండి విగ్రహాలతో పూజించబడుతున్నాడు. ఆ ఊరికే పరిమితమైన తన దివ్యచరిత్ర ప్రతి ఒక్కరికి చేరాలన్నదే మా తాపత్రయం. ప్రతి ఒక్కరు సూరదాద చరిత్రను చదవాలన్నదే మా ఈ ఆలోచన. మా ఈ ఆలోచననే మమ్మల్ని ముందడుగు వేసేలాచేసింది. ఏనాటికి అతని చరిత్ర ముగింపుకోరనిది. ఆ మద్దుల్ తాండ ప్రజలు అతనికి ఎప్పటికి రుణం తీరనిది. అతని ఆశీస్సులు ఎల్లవేళలా ఆ ఊరి ప్రజలపై ఉంటాయని కోరుకుంటున్నాను. ఈ చరిత్రను చదివి ఆనందిస్తారని మరియు బంజారా సంస్కృతి, సంప్రదాయాలను, వారి ప్రత్యేకతలను వివరంగా తెలుసుకుంటారని భావిస్తున్నాను.

❖ ❖ ❖

## ఒక ఊరి ప్రత్యేకత :

ఒక మహాత్ముడు పుట్టిన నేల, ఈ వెలుగులతో ప్రగతిబాటలో తనుచెప్పిన కలల బాటలో తన వారసత్వమే, ప్రగతిగాంచిన గ్రామంగా నిలిచింది. ఇప్పుడు ఆ ఊరే మనం చెప్పుకోబోతున్న మద్దుల్ తాండా. ప్రతి చరిత్రకి ఒక నాయకుడు ఉంటారంటారు. కానీ ఈ ఊరి చరిత్రకు ఒక నాయకుడే దేవుడిగా ఇప్పటికి కొలువబడుతున్నాడు మరియు పూజింపబడుతున్నాడు. అతనే “సూరదాద”. ఆ మద్దుల్ తాండాలో జరిగే మంచి, చెడులను ముందుగానే గ్రహించి తనని నమ్మిన భక్తుల కలలోకి వచ్చి సూచనలను అందించేవాడు. కలలు కల్పితాలు అని నమ్మే ఈ సమాజంలో వచ్చే కలలు నిజాలు, వాటిని ఆ దేవుడే సూచనలుగా అందిస్తున్నాడు, అని ఆ గ్రామ ప్రజలు బలంగా నమ్ముతారు. జీవించి ఉన్నప్పుడు కూడా తన జీవితాన్ని ప్రజల శ్రేయస్సు కొరకు కృషి చేశారు. ఆనాటి మహాత్ముడు ఈనాడు ఘనంగా పూజించబడుతున్నాడు. ఆ ఊరిపై తన ఆశీస్సులను కురిపిస్తున్నాడు. పంచామృతాలతో అభిషేకం చేసి పాటలతో “నంగారా” (పులి చర్మంతో చేసిన ఒక పెద్ద డోలు) చప్పుడు చేస్తూ సూరదాదకి పాటలు పాడుతూ స్తుతిస్తారు. ఇలా ఘనంగా మద్దుల్ తాండా మెగావత్ ఇంట్లో సూరదాదకి పూజలుచేస్తారు. ఆ మద్దుల్ తాండాలోని సూరదాద వంశస్థులైన మెగావత్ వంశం వారే ప్రత్యేకమైన పూజలు చేస్తారు. సూరదాద ఆ ఐదుగురు అన్నదమ్ముల వంశమే ఒక ఊరిగా మారింది.. అదే మద్దుల్ తాండా...



# సూరదాద జీవిత చరిత్ర



సూరదాద మహాత్ముడి తల్లి సూర్తి, తండ్రి భోజ్యానాయక్. వారికి ఏడుగురు కొడుకులు, ముగ్గురు కూతుళ్ళు మొత్తం కలిపి పదిమంది సంతానం. వారి కొడుకుల పేర్లు 1.సూరదాద, 2.సేట్య, 3. సీతారాం, 4.బలిరాం, 5.ఫుల్‌సింగ్, 6.కిష్ప్య, 7.హరిసింగ్. కూతుళ్ళ పేర్లు. 1.టక్రీ, 2.సీత్కి, 3.మున్ని. సూరదాద మొదటి సంతానం. సునదాదకు మరియు హరిసింగ్‌కి సంతానం ఉండదు. మిగతా ఐదుగురికి సేట్యకు, సీతారాం, బలిరాం, ఫుల్‌సింగ్ మరియు కిష్ప్య వీరందరికి పిల్లలు జన్మిస్తారు.

వీరందరు ఆవులను మేపుతు వారి జీవనాన్ని మద్దుల్ తాండాలో కొనసాగించారు. తరువాత కొంత కాలానికి ఈ ఏడుగురు అన్నదమ్ములు వర్తక వ్యాపారానికి మహారాష్ట్ర సరిహద్దులో గల కన్‌కుర్తి మరియు నీలపూర్ అనే గ్రామానికి వెళ్ళారు. మొదట గిరిజనులకు ఒకచోట స్థిరనివాసం ఉండేది కాదు. అందుకనే గిరిజనులు వర్తక వ్యాపారానికి వేరు వేరు ప్రాంతాలకి వెళ్ళి వారి వర్తక వ్యాపారాన్ని కొనసాగిస్తూ జీవిస్తూ ఉండేవారు. వీరు కూడా వర్తక వ్యాపారానికి వెళ్ళారు. సూరదాద రాట్న (మట్టి కుండలను తయారుచేసి వేరువేరు ప్రాంతాలకు వెళ్ళి అమ్మడం) వ్యాపారం చేసేవాడు. అలా చేసిన కుండలను కన్‌కూర్తి గ్రామం మరియు మహారాష్ట్ర సరిహద్దుల్లో అమ్మేవాడు.

అలా ప్రశాంతంగా సాగిపోతున్న వారి జీవితంలో ఒక్కసారిగా ప్లేగువ్యాధి, ప్రపంచమంతా వ్యాపించింది. ఆవ్యాధి వల్ల చాలా మందికి ఆటంకాలు వచ్చాయి. ఎందరో జీవితాలు కోల్పోయారు. సూరదాదకి దైవశక్తి ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా అతను జగదాంబ భవాని భక్తుడు. ఆ శక్తి అనుగ్రహంతో అతను మూలికలను తయారుచేస్తారు. ప్లేగువ్యాధి బారిన పడ్డవాళ్ళను అతని మూలికలతో కాపాడడం మొదలుపెట్టాడు. ఎందరివో ప్రాణాలను కాపాడాడు. సూరదాద భార్య కూడా ఆ ప్లేగువ్యాధి బారిన పడ్డవాళ్ళకు సేవలు చేసేది. ఇలా ఎందరికో పునర్జన్మను ఇచ్చారు.


మద్దుల్ తాండ రాథోడ్ వంశం
సూర్తి (తల్లి)–భోజ్య నాయక్ (తండ్రి)
కొడుకులు
కూతుళ్ళు
సూరాదాదా అంబబాయి
సేట్య చాంగిని
సీతారాం కేస్లీ
బలరాం సోని
పుల్‌సింగ్ పుటాని
కిష్య ధర్మి
హరిసింగ్ కురి
టక్రీ లాల్‌సింగ్
సీత్కి తుకారాం
మున్ని లింబ్యా
సర్మన్ ఎంకిల్లి
దర్మ బాజి
జగ్య హెమ్‌ని
తార్య దులి
గంగ్య జాకి
సంగ్య రమణి
తావర్య కోమని
భాష్య జమనీ
లాల్య నిరి
భుచ్య పింప్లి
లస్కర్ పోలి
రెడ్య గోగ్లి
జగనా దెవ్లి
హిరామన్ సోరట్
సోమ్లా జంపీ
దావుజ్య దసలి
తల్‌చ్య హిరి
బాల్య మీరి
మోత్య కిరి

అతని గురించి తెలుసుకొని చుట్టుపక్కల ఉన్న ఊరి వారుకూడా వ్యాధిని నయం చేసుకోవడానికి అతని దగ్గరికి వెళ్ళేవారు. వచ్చే ప్రతి వారికి తన మూలికలు నయం చేసేవి. ప్రజలు కూడా సూరదాదను నమ్మడం మొదలుపెట్టారు. అలా వచ్చే అందరిని తన శక్తి మొత్తం ఉపయోగించి అందరికి వ్యాధిని నయం చేసేవాడు. అతనిని ఆ జగదాంబ భవానియే పంపిందని ఆ ప్రజలంతా అనుకున్నారు. అతనిని ఒక గొప్ప నాయకుడిగా చేసుకున్నారు. అది తెలుసుకున్న ఒక మాంత్రికుడు అతని ఎదుగుదలను ఓర్వలేకపోయాడు. ఆ మాంత్రికుడు తంత్ర విద్యతో సూరదాద ప్రయత్నాలన్ని నాశనం చేయాలనుకున్నాడు. తనని శక్తిహీనుడిని చేయాలనుకున్నాడు. తన మంత్రాలన్నింటిని సూరదాద మీదికి ప్రయోగిస్తాడు. ఆ మంత్రాలతో సూరదాద శక్తిహీనుడైతాడు. తన ప్రాణాలను కోల్పోతాడు. ఆ ప్రజలందరు దేవుడిలా భావించిన వ్యక్తి దూరమయ్యారు అని బాధతో కృంగిపోతారు. ఎంతో ఆనందంగా సాగిపోతున్న సూరదాద కుటుంబం భయ భ్రాంతులకు గురవుతుంది.

తన అన్నదమ్ములు అందరు కలిసి సూరదాద యొక్క అంత్యక్రియలు పూర్తిచేస్తారు. సూరదాద యొక్క తల్లి బాధపడుతూ తన సొంత ఊరికి “మద్దుల్‌తాండా”కి నిండుగర్భిణి అయిన సూరదాద భార్యను ఎండ్లబండిమీద తీసుకుని బయలుదేరుతుంది. వారు వచ్చేదారిలో సూరదాద భార్య ప్లేగువ్యాధితో మరణిస్తుంది. తనని కాపాడలేని నిస్సహాయ స్థితిలో సూరదాద తల్లి ‘సూర్తి’ బాధతో కృంగిపోతుంది. నిండుగర్భిణి అయిన తన కోడలి శవాన్ని ఎడ్లబండిపై నుండి ఒక చెట్టుకింద పడుకోబెట్టి, తనమీద ఒక బట్టను కప్పింది. తను ఒంటరిగా ఉండడం వలన దారిమధ్యలో అలా చనిపోయిన కోడల్ని ఎలా తన ఊరికి చేర్చాలో తనకు తోచక ఊరికి చేర్చాలనుకున్న ఎడ్లబండిమీద వారి సొంత ఊరు అయిన మద్దుల్‌తాండాకు చేరడానికి కొన్ని రోజులు పడుతుంది. అందుకని అలా శవాన్ని అక్కడికి తీసుకెళ్ళడం సరైనది కాదని భావించి సూర్తి తన కోడలి అంత్యక్రియలు చేయకుండానే ఎంతో బాధని దిగమింగుకొని కోడలి శవాన్ని అక్కడే వదిలిపెట్టి తన సొంత ఊరు మద్దుల్‌తాండకు చేరింది.

కొంత కాలానికి వారి కొడుకులు కూడా వర్తకవ్యాపారాన్ని ముగించుకొని మద్దుల్ తాండాకు వచ్చేస్తారు. ఇలా నిండు గర్భిణి అయిన సూరదాద భార్య ప్లేగువ్యాధితో మరణించడంతో ఇలా సూరదాదకి సంతానం లేకుండాపోయింది. తను మరణించిన కొంత కాలానికి తన భార్య కూడా మరణిస్తుంది. ఊరి ప్రజలు సూరదాదని ఈనాటికి కూడా మరువలేదు. ప్రతి ఆపదలో సూరదాదని తలచుకుంటే ఆపద తప్పుతుందని గట్టిగా నమ్ముతారు మద్దుల్‌తాండా ప్రజలు, ప్రతి అడుగులో సూరదాద తోడై ఉంటాడని భావిస్తారు. సూరదాద మరణించి ఎన్ని తరాలైనా ఈనాటికి ఆఊరి మంచి, చెడులు సూరదాద పరిశీలిస్తాడని తనని నమ్ముకున్న భక్తులకు కలలోకొచ్చి జరిగేదానిని చెప్తాడని మద్దుల్‌తాండా ఊరివాళ్ళు భావిస్తారు.

**జన్మస్థలాన ప్రతి గడప గడపకు సూరదాద :**

సూరదాద ఒక దేవుడిలా వ్యాపించడం తన మెగావత్ వంశమంతా తనని ఒక దేవుడిలా కొలవటం మొదలుపెట్టారు. ఒక మెగావత్ వంశం కాకుండా ఆ ఊరిలో ప్రతి ఒక వంశంవారు పూజించడం మొదలయ్యింది. అదికూడా తన కలలోకొచ్చి చెప్పిన విధానంగా సూరదాదకి పూజలు చేస్తారు. మళ్ళీ ఆ మెగావత్ వంశంలో చాలామందికి దేవుడిలా పూనకం వచ్చి మంచిచెడులను చూపించాడు.

ఇదంతా నమ్మశక్యంగా లేకపోవడం విచిత్రకరం. కానీ ఆ మద్దుల్‌తాండా ప్రజలు కళ్ళారా చూసిన నిజాలు, దేవుడు ఉన్నాడో లేడో అని నమ్మే ఈ రోజుల్లో ఇలాంటి చరిత్ర ఒక నమ్మదగిన నిజం.

ఒక నాయకుడై దేవుడిలా కొలువబడుతున్నాడనేది వాస్తవం. ఒక దైవశక్తి ఈనాటి వరకు కాపాడుతుందని గొప్ప నమ్మకం. సూరదాద ముందుగా మున్ని అయిన తన చెల్లికి పూనకంగా రావడం అంటే ఒక దేవుడిలాగా మున్నిపై పూనకం రావడం మొదలైంది. సూరదాద వారి చెల్లికి పూనకం ఎక్కువరోజులు వచ్చినా ఏమి చెప్పకుండా ఉన్నాడు.

అలా వారి చెల్లిదగ్గర ఒక దేవుడిలా నిలువలేదు. తర్వాత కొంత కాలానికి తన తమ్ముడు సీతారామ్ ఇంట్లో దేవుడిలా వచ్చాడు. చాలా విధాలుగా సూరదాద తన మెగావత్ వంశంలో దేవుడిలా పూనుకోవడం, మంచి చెడులను చెబుతూ సాగిపోతున్నారు. ఈనాడు దేవుడిగా పూజించబడుతున్నాడు. తన అన్నాదమ్ముల వంశాన్ని కాపాడుకుంటూ వస్తున్నాడు.

**చాందిమూర్తి (వెండి విగ్రహం) :**

చాందిమూర్తి (వెండితో చేయించిన విగ్రహం) సూరదాద విగ్రహాన్ని చాందితో తయారుచేయిస్తారు.



ముందుగా భోజ్యా నాయక్ సూర్తి కొడుకు అయిన బలిరాం మూడవ కొడుకు ఒకనాడు బలిరాం మనుమరాలు 'కపూరికి' వెండి రూపాయి బిళ్ళ దొరికింది. ఆ వెండిరూపాయి బిళ్ళను దాచిపెట్టుకొని తనతాత బలిరాంకు చూయించింది. బలిరాం చాలాకాలం వరకు ఆ వెండి బిళ్ళను తనదగ్గర ఉంచుకున్నాడు. అలా ఒకనాడు బలిరాంకు సూరదాద కలలో గుర్రంపై ఆయుధాలతో వచ్చాడు. ఆ కలను అతను మర్చిపోలేకపోయాడు. ఆ గుర్రంమీద కూర్చుంది, తన అన్న సూరదాద అని అనుకున్నాడు. ఆ గుర్రంపై ఆయుధాలు పట్టుకొని ఉన్నాడు, తన అన్న అని గట్టిగా నమ్మాడు. మరోనాడు ఆ వెండిరూపాయి బిళ్ళపై గుర్రంమీద అన్ని ఆయుధాలతో తన అన్న సూరదాద ముఖం కనిపించిందంటూ బలిరాం ఆ కలను ఐదుగురు అన్నదమ్ములతో చెప్పాడు.

ఐదుగురు కలిసి ఆ వెండిబిళ్ళను కరిగించి సూరదాద వెండి విగ్రహాన్ని చేయించారు. ఆ వెండి విగ్రహం సూరదాద గుర్రాలపై ఆయుధాలు ధరించి కూర్చున్నట్టు ఉంటుంది. ఆ వెండి విగ్రహాన్ని ఘనంగా పూజించడం మొదలుపెట్టారు. అంగరంగ వైభవంగా సూరదాదను వారి ఇంటికి తీసుకువచ్చారు. ఈనాడు మద్దుల్‌తాండా ప్రతి ఒక ఇంట్లో వెండి విగ్రహంలా పూజించబడుతున్నాడు. ఐదుగురిలో ముందుగా బలిరాం ఇంట్లోనే సూరదాద పూజలందుకోవడం మొదలైంది.

సూరదాద బలిరాం ఇంట్లో మొదటగా పూజలు అందుకున్నారు. తరువాత కొంత కాలానికి సేట్య, సీతారాం, ఫుల్‌సింగ్, కిష్ట్య, హర్‌సింగ్ ఇంట్లో కూడా వెండి విగ్రహాన్ని చేయించి పూజలు చేయడం వారు ప్రారంభించారు. అలా ఐదుగురు అన్నదమ్ములు సూరదాదను పూజించడం, ఘనంగా వైభవంగా ప్రతిఏటా సూరదాద పూజలు చేయడం మొదలైంది. అలా ఐదుగురు అన్నదమ్ములతో మొదలైన సూరదాద పూజ ఈనాడు మద్దుల్‌తాండా ఊరు మొత్తం పూజిస్తుంది.

❖ ❖ ❖

**సూరదాదను పూజించే విధానం :**

సూరదాద పూజని అన్నదమ్ములందరు కలిసి ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఐదుగురు అన్నదమ్ముల వంశమే ఇప్పుడు ఒక గ్రామంగా నిలిచింది అదే మద్దుల్‌తాండా. అందరి ఇంట్లో వెండి విగ్రహాలతో ఏడాదికి ఒకసారి ఆశ్వయుజ శుద్ధ మాసంలో విజయదశమి సాయంత్రం నాలుగు గంటలనుండి ప్రారంభిస్తారు.



మొదటిసారి సూరదాద విగ్రహాన్ని చేయించేవారు ఆ వెండి విగ్రహాన్ని ఎంతో ఘనంగా స్వాగతం పలుకుతారు. ఒక పళ్ళెంలో కొంత బియ్యాన్ని పెట్టి, కోడెలను (గవ్వలను) కొన్ని పండ్లను మరియు ఇంటి ఆడపిల్ల తలపైన పూల్యపెట్టి, గన్నోను పెడతారు. అలా పెట్టిన పళ్ళెంపై పూల్యాని (అద్దాలు, గవ్వలతో తయారుచేసిన వస్త్రం) గన్నోతో కప్పుతారు. అలా ఎత్తుకున్న ఇంటి ఆడపిల్లను ఊరి దేవాలయం జగదాంబ ఆలయానికి సూరదాద పాటలు పాడుతూ మధ్యమధ్యలో నగారా వాయిస్తూ దేవాలయంలో బంధువులతో ఇంట్లో వాళ్ళందరు వెళతారు. ఆ పళ్ళెంను గుడి పూజారి తీసుకొని జగదాంబ భవానికి చూపిస్తారు.











చూపించిన తరువాత ఆ ఇంటి ఆడపిల్ల తలపై గన్పోతోపూల్య మళ్ళీ పెడతారు. అలా తిరిగి వారి ఇంటికి వెళతారు. ఇంటిగడప ముందు ఆ పళ్ళెం ఎత్తుకున్న ఆడపిల్ల కాళ్ళను ఇంట్లో వారందరు కడిగి ఇంట్లోకి ఆహ్వానం పలుకుతారు. ఇంట్లో పండించిన వడ్ల సంచులను రెండు సంచులు ఇంటి ద్వారానికి ఎదురుగా, వడ్ల సంచులను నిలువుగా నిలుచోబెడతారు. తరువాత ఆ సంచులకు లాలో 'చాంటియా' (ఎర్రటి బట్టను) కప్పుతారు. ఆ కప్పిన చాంటియాపైన రంగురంగుల పూలదండలను కడతారు. తరువాత చాంటియాపై డోడ్‌పసి (1 1/2 దోసెడు) బియ్యం, ఇలా పెట్టిన తరువాత సూరదాద విగ్రహాన్ని పిత్‌లేర్ పరాంత్‌లో (ఇత్తడి పళ్ళెంలో) పాలతో అభిషేకం చేస్తారు. తరువాత ఆ విగ్రహాన్ని మంచి బట్టతో తుడిచి, ఛాటియాపై పోసిన బియ్యంపై సూరదాద విగ్రహాన్ని కూర్చోపెడతారు. ఆ విగ్రహం ఇంటి గుమ్మానికి సూటిగా బయటనుంచి చూస్తే కనబడేటట్టు సూటిగా ఉంచుతారు.

అలా సూరదాద విగ్రహాన్ని అనేక రకలైన పువ్వులను, పండ్లను, నిమ్మకాయలను మరియు కోడీలను (గవ్వలు) పెడతారు. అనేకమైన చిల్లర నాణేలను ఆ బియ్యంమీద పెడతారు. తరువాత మక్కపిండితో 'చోకో', అనగా పిండితో నాలుగు డబ్బాలను గీస్తారు. నాలుగు డబ్బాల మధ్యలో చిన్న త్రిశూలానికి నిమ్మకాయను గుచ్చి పెడతారు. జ్యోతికై పిత్‌ళేర్ లోటా (ఇత్తడి చెంబును) నూనెను పోసి ఆ చెంబుపై అడ్డంగా దబ్బం మీద వత్తిని చూడతారు. ఆ దీపం ఆరిపోకుండా చెంబుపై చాలాసేపటివరకు ఉంటుందని వారు భావిస్తారు. ఒక 'చోకో' డబ్బాలో బొగ్గును వేస్తారు. ఆ బొగ్గుపై ఊద్ అనగా (గుగ్గిలం) వేస్తారు. అదే సూరదాదకి ధూపంలా ఉపయోగిస్తారు.

❖ ❖ ❖

**సూరదాద బక్ర కట్‌రే :**

సూరదాదర్ బక్ర కట్‌రే (సూరదాదకు ఒక మేకను కోసి మొక్కులు చెల్లిస్తారు) బకరా (మేకపోతు). మేక మాంసాన్ని సూరదాద ఎదురుగా వేసిన చోకో ముందు వీటిని పెడతారు. మిగిలిన కొంత మేక మాంసాన్ని తీసుకొని 'సలోయి' (నల్లను) చేస్తారు. తరువాత బియ్యంతో ఖీర్ (బెల్లం అన్నాన్ని) వండుతారు. సలోయి మరియు ఖీర్ వండడం పూర్తి అయ్యాక 'సూరదాదర్ వింతి' కార్యక్రమాన్ని మొదలుపెడతారు.



**సూరదాదర్ వింతి (బోగోలగాడ్):**

సూరదాదర్ వింతి అనగా ప్రసాదాన్ని సమర్పించడం. ముందుగా వారి బంధువులందరిని పిలిచి ఇంటిగడప ఎదురుగా మగవారు అయితే వరుసగా నిల్చుంటారు. ఆడవారు అందరు ఒకవైపు కూర్చుంటారు. తరువాత ఇంటి యజమాని ఈ బోగోలగాడ్ కార్యం మొదలు పెడతారు. సూరదాద ముందు గీసిన చోకోలో ఒకచోకో డబ్బాలో భోబ్రోని వేస్తారు. భోభ్రో (నిప్పుకలు). రగిలిన బొగ్గు తీసుకువచ్చి చోకో గీసిన ఒక డబ్బాలో వేస్తారు. భోభ్రోలో ఊద్‌ని వేసి సూరదాదకి ధూపాన్ని ఇస్తారు. ఇల్లంతా ధూపంతో నిండిపోతుంది. చేసుకున్న ఖీర్‌ను (బెల్లం అన్నంను) మరియు సలోయి (నల్లని) సూరదాద దగ్గర పెడతారు. ఆ ఖీర్‌ని పితిళేర్ పరాంత్ ఇత్తడి కంచంలో నెయ్యిని చేతికి అంటిస్తూ కోళిలను కడుతారు. 'కోళి' అనగా లడ్డు మాదిరిగా చిన్న చిన్న తొమ్మిది ముద్దలు కడతారు. తొమ్మిది కోళీల ముద్దలను వాటిని ఒక ఇత్తడి కంచంలో పెట్టి తరువాత సలోయి (నల్లని) నుండి 'నొ' హడ్‌కా అనగా తొమ్మిది నల్లి బొక్కలను మరియు కల్‌జో (కార్జం) ఎనిమిది ముక్కలను అచోకో డబ్బలో సూరదాదకు ప్రసాదంగా సమర్పిస్తారు.

అలా పెట్టిన తరువాత బోగ్ కోసం కొంత ఖీర్‌ని పితిళేర్ పరాంతిలో తీసి మరియు ఒక చిన్న చెంబులో నీళ్ళను మరియు ఒక చెంబులో నెయ్యిని తీసుకొని సూరదాదకి ఒక చోకో డబ్బాలో ఆ బోభ్రో (నిప్పుకలు) మీద ఆ ఇంటికి యజమాని ముందుగా కొంత నెయ్యిని పోసి తర్వాత ఖీర్‌ని ఐదుసార్లు చిన్న చిన్న ముద్దలను ఆ భోభ్రోలో వేస్తారు. అలా వేసిన తరువాత నెయ్యిని పోస్తారు. ఒక్కసారిగా ఆ భోభ్రోలో నిప్పురగులుకుంటుంది. అలా నిప్పు రగులుకున్న తరువాత పెట్టుకున్న చెంబునీళ్ళను చోకోకి కుడివైపు మూడుసార్లు మరియు ఎడమవైపు రెండుసార్లు చేతితో చల్లుతారు. ఇంటి ప్రాంగణంలో చల్లుతారు, ఆ నీళ్ళలో భోగ్‌నీళ్ళుగా భావిస్తారు. అలా ఇంట్లో చల్లడం వలన చెడు తొలగిపోతుందని నమ్ముతారు.





చల్లడం పూర్తి అయ్యాక సూరదాదను స్తుతిస్తారు. స్తుతించడం పూర్తి అయ్యాక అందరికి సలోయిని ఖీర్ని పంచుతారు. ఇలా బోగ్‌లగాడ్ కార్యక్రమం పూర్తయ్యాక రోజంతా ఉపవాసం ఉన్న యజమాని, తరువాత సలోయి మరియు ఖీర్‌తో ఉపవాసం పూర్తి అయినట్టుగా భావిస్తారు. తర్వాత బంధువులందరు వారి ఆతిథ్యాన్ని స్వీకరించాక, రాత్రి తొమ్మిది నుండి సూరదాద దగ్గర డోల్ కొడుతూ మగవారందరు సూరదాద చోకో ఎడమవైపు, కుడివైపు కూర్చుండి సూరదాదకు పాటలు పాడుతారు. అందరు ఒకేవిధంగా పాటను పాడుతూ మధ్యమధ్యలో డోలు కొడుతూ సూరదాదను ఘనంగా పూజిస్తారు. ఇలా రాత్రి పన్నెండు గంటల పాటు సూరదాద భజన జరుగుతుంది. సూరదాద చోకో పక్కన కూర్చొని మన కోరికను కోరుకొని సూరదాద దగ్గర ఉన్న ఒక నిమ్మకాయని తీసి దాన్ని రెండు ముక్కలుగా కోస్తారు. సూరదాద ముందు మనం మనసులో కోరికను కోరుకొని మనం అనుకుంటే ఆ రెండు ముక్కలు అలానే పడితే మన కోరిక నెరవేరుతుందని, ఒకవేళ అల పడకపోతే మనం అనుకున్న దానికి వ్యతిరేకంగా పడితే కోరిక నెరవేరదని అర్థం. ఇలా వాళ్ళు నమ్ముతారు.







**సూరదాద పాటలు :**

సూరదాద కొరకు నగారా (డోల్) చప్పుడు చేస్తూ పాటలు పాడుతారు.

అంగ దేకుతు సూరనాయక్ కేరో మళావ్..
అబ్ అవతా ఘరేమా..
అవతే మళావ్‌నే బేసెనే దిజో...
లాల్ ఛత్రేంగి గాధి...
బేసెన్ దిజో...
ఝురియ ఝూకోల్..
సోనేర్ లోట పానిదేజో ॥ 2 ॥
సురబాపు ఘరేప్ ఆయో
ఖోలో సోనేరే దరేవాజా
లాకేర్ లాకుట్ బాపూర్
లాకేర్ లకూట్ సుర బాపూర్
లాకేర్ దరేవాజా సోనేర్ దరేవాజా ॥ 2 ॥
చాలో చాలోరే
సురదాదతో చాలోరే
పూలేరి బాగేయా
చలో చలోరే సూరదాదతో చాలోరే
రాజ రత్నేరి బాగేమా
మా పూలేరి బాగేమా ॥ 2 ॥
తోడ్ తోడ్ పూలడ...
కాయి నచవోరో జివడ
కాయి ధుజపోరో జివడ
కాయి రంగ్ పూలడ
సవాయి రంగ్ పూలడ
తోడలారే బాపూర్ పూలడ
సోర్‌లారే పూలడ
సూర బాపుర్ పూలడ...



## హోర్తి ఉతార్ కార్యక్రమం :

హోర్తి ఉతార్ అంటే సూరదాద పూజను ముగించడం. రాత్రి పన్నెండు గంటలకు ముగిస్తారు. గట్టిగా పాటలు పాడుతారు. పాడుతున్న మధ్యలో దైవశక్తి ఎక్కువగా ఉన్నవారిపై సూరదాద దేవుడిలా ఈనాటికి కూడా వారి మంచి చెడులను చెబుతారు. ఇలా పన్నెండు గంటలకి హోర్తి ఉతార్ కార్యక్రమంలో సూరదాద పూజను ముగిస్తారు. ఒక ఇత్తడి పిత్‌లేర్ పరాంత్‌లో (ఇత్తడి పళ్ళెంలో మళ్ళీ సూరదాద విగ్రహాన్ని పాలతో కడిగిన తర్వాత నీళ్ళతో కడిగి, సూరదాదకు అలంకారాలకు వేసిన ఎర్రటి ఛాంటియను తీసి ఆ ఛాంటియపై సూరదాద విగ్రహం కింద వేసిన డోడ్ పసి (1 1/2) దోసెడు బియ్యాన్ని) ఆ ఛాంటియా వేస్తారు. తర్వాత అక్కడ ఉన్న కోడెలను మరియు పాతకాలపు చిల్లర నాణేలను విగ్రహాన్ని అందులో పెట్టి ఛాంటియాలో కట్టేస్తారు, దానిని ముడివేస్తారు. తరువాత ఆ ఛాటియాలో కట్టిన సూరదాద విగ్రహాన్ని ఒక పెట్టెలో వేస్తారు. అలా విజయదశమినాడు పూజలు అందుకున్న సూరదాద వచ్చే విజయదశమికి ఛాంటియాలో సూరదాద విగ్రహాన్ని తీసి పూజలు చేస్తారు. మధ్యలో ఎప్పుడు ఆ ఛాంటియా ముడివిప్పరు. సూరదాదను పెట్టినటువంటి ముట్టని ఒకచోట ఇంట్లో భద్రంగా ఉంచుతారు.

వెండి విగ్రహం లేనివారు మద్దుల్‌తాండాలో మెగావత్ వంశం కాకుండా వేరే వంశం వారు వేరే ఊరివారు సూరదాద పూజను ఎలా జరుపుతారంటే ఒక పిత్‌లేర్ లోట (ఇత్తడి చెంబు) ఎవరు ముట్టని నీళ్ల చెంబులో, లింబేర్ డోలి (వేప కొమ్మలు) చెంబులో నీళ్ళను వేస్తారు. తరువాత చెంబు ముందు చిన్న మక్కపిండితో చోకో వేస్తారు. ఒక మేకను కోసి సూరదాద పూజను జరుపుతారు. కోసిన మేక మాంసాన్ని తీసుకొని సలోయిని చేస్తారు. ఆ సలోయిని చేశాక వారి బంధువులందరికి ప్రసాదంలా పంచి ముగిస్తారు. ఇలా లోట మరియు లింబేర్ డోలితో సూరదాదకి పూజలు జరుపుకుంటారు.





లింబేర్ లోటని (చెంబులో ఉన్న వేప కొమ్మలను) సూరదాదలా భావించి వారి కోరికలు కోరుకుంటారు. సూరదాదని విగ్రహాలతో మొక్కడం చూశాము, కానీ లింబేర్ డోలి మరియు లోట పానితో కూడా పూజించవచ్చు. ఈ పద్ధతిలో కూడా సూరదాదని పూజించవచ్చు. చుట్టుపక్కల ఊరివారు కూడా సూరదాదని ఈవిధంగా పూజలు చేస్తారు. ఇలా సూరదాద నమ్ముకునేవారి అందరికి ఆపదలో ఆదుకుంటాడు, కోరిన కోరికలు నెరవేరుస్తారు. మద్దుల్‌తాండాలో ఉన్న మెగావత్ వంశం వారే కాకుండా వేరే వంశం వారుకూడా సూరదాద పూజను చెయ్యటం ఎప్పటినుండో మొదలుపెట్టారు. ఆ సూరదాదకు విజయదశమి నాడు ప్రొద్దున నుండి ఉపవాసం ఉండి సూరదాద పూజ చేసి సూరదాద ప్రసాదాలతో ఉపవాసాన్ని ముగిస్తూ, ప్రతిఏటా సూరదాద పూజలను బ్రహ్మాండంగా జరుపుకుంటారు. ఇలా సూరదాద ఆనాటి తరం నుండి ఈనాటి మహాత్ముడు దేవుడిలా కొలువబడుతున్నాడు. మద్దుల్ తాండా మొదటి దేవుడిలా నిల్చినాడు సూరదాద.

❖ ❖ ❖



## దసరా మహోత్సవం

ఊరి ప్రజలు ప్రతి ఏడాదికి ఒకసారి దసరా మహోత్సవాన్ని ఎంతో సంతోషంగా ఘనంగా జరుపుకుంటారు. ఆ తల్లి ఆశీస్సు పొందడానికి ఎక్కడ చెయ్యనంత ప్రత్యేకంగా దసరాపండుగను చేస్తారు. ఆ జగదాంబ భవాని గుడిలో, ఊరిలో చిన్నా, పెద్ద ఏకమై మాత పండుగను నింగికి అంటేలా జరుపుతారు.

ముందురోజున అనేక రకమైన పువ్వులతో, ఎంతో అందంగా ఆ జగదంబమాత దేవలయాన్ని అలంకరిస్తారు. పండుగరోజున ప్రాత:కాలమే దేవిని అలంకరించడం మొదలుపెడతారు. ఊరిలో ఉన్న ప్రతి ఒక్కరు మంగళస్నానం చేసి దేవి ఆలయానికి చేరుకుంటారు.





మగవారు సంప్రదాయబద్ధమైన తెల్లని పట్టుపంచ, భుజాన కండువా, తలమీద ఎర్రటి పాక్‌డి అనగా (బంజరా పురుషులు తలచుట్టు చుట్టుకునే తలపాగ) ధరిస్తారు. బంజారా స్త్రీలు గౌరవ ప్రదమైన పేట్యా, ఘోంటో, కాంచ్లీ వారిచేతులతో చేసిన అద్దాలు మరియు పూసలతో చేసిన సంప్రదాయ దుస్తులు ధరిస్తారు. ఇలా ఆ ఊరి స్త్రీ పురుషులు వారి సంప్రదాయ దుస్తులు ధరించి భవాని ఆలయానికి చేరుతారు. ఆ ఊరి ప్రజలు ఎంతో అందంగా, కనులకు విందుగా ఆలయం ప్రకాశిస్తుంది. ఊరి ప్రజలేకాదు, వారితోపాటు బంధుమిత్రులు, పక్క ఊరివాళ్ళు అందరు ఆ భవానిని దసరారోజున దర్శించుకొని ప్రథమ పూజను మొదలుపెడతారు.

ఊరిలో వారందరు మేకను కోసి మొక్కును చెల్లిస్తారు. స్త్రీలు దేవాలయానికి పక్కన వరుసగా కూర్చుంటారు. పురుషులు వారి వారి మేకలను పట్టుకొని దేవాలయానికి ఎదురుగా వరుసలో నిలుచుంటారు. అలా ప్రథమ పూజను మొదలుపెడతారు. ఊరి నాయక్ ఆ జగదాంబ భవానిని స్తుతిస్తారు. స్తుతించడం ముగిశాక జై జగదంబ మాతాకీ జై! జై సేవాలాల్! మహరాజ్‌కీ జై!. జై రామ్‌రావ్ మహరాజ్‌కీ జై! అని మొక్కడం ముగిస్తారు. ఊరినాయక్ ముందుగా మేక తలను జగదాంబ భవానికి తర్వాత ఖడ్గం పట్టుకొని మేకతలను వేరుచేస్తాడు. అలా తను ప్రారంభించిన తరువాత మిగతా వాళ్ళ ఛరి (కత్తి) పట్టుకొని తలను వేరుచేస్తారు. అన్ని మేక తలలను ఆలయం ప్రాంగణంలో వరుసగా పెడతారు. మేక అవయవాలను వేరుచేసి ఎవరికి వారే శుభ్రపరుచుకొని స్త్రీలకు ఇస్తారు. స్త్రీలు ఆలయ ప్రాంగణానికి పక్కన పొయ్యి పెట్టుకొని ముందుగా నెయ్యితో, పాలతో బెల్లం అన్నం (ఖీర్) వండుతారు. తరువాత నల్లను వండుతారు. ఆ ఊరిలో ప్రతి ఒక్కరు వంట పూర్తి అయిన తరువాత అందరు వరుసగా పాత్రలను పెడతారు. స్త్రీలు ఆలయం పక్కన కూర్చుంటారు. మగవాళ్ళు వరుసగా ఆలయం ముందు నిల్చుంటారు. ఊరి పూజారి బోగ్ భండార్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

❖ ❖ ❖



**భోగ్ భండార్ :**

భోగ్‌భండార్ వెలిగించడానికి అక్కడ ఉన్న ప్రతి పాత్ర నుండి ఖీర్ మరియు ఘీని (నెయ్యి) ఒక లోటపాని (చెంబులో నీళ్ళ) (ఆలయం ముందు నిర్మించబడ్డ హోమగుండం) దగ్గరికి తీసుకువస్తారు. పూజారి ఛరి వద్దనే భోగ్‌భండార్ కార్యాన్ని మొదలుపెడతారు. ఛరిలో నిప్పును రగిలిస్తారు. ముందు పూజారి ఛరిలో ఘీని ధారగా పోస్తారు.

వెంటవెంటనే ఐదుసార్లు ఖీర్‌ను ఛరిలో వేస్తారు. ఆఖరిసారిగా ఘీను ధారగా పోస్తారు. అలా వేయడం ద్వారా ఛరిలో నుండి అగ్ని జ్వాలను దర్శించుకుంటారు. పక్కన పెట్టబడిన లోటపానిని ఛరి కుడివైపు మూడుసార్లు ఎడమవైపు రెండుసార్లు పోస్తారు. మిగిలిన నీళ్ళను వరుసగా ఒక్కొక్క చినుకులు పడేలా చల్లుతారు. ఆ నీళ్ళను బోగ్‌పాని అని భావిస్తారు. దానిని మహాభాగ్యంగా నమ్ముతారు. తరువాత పూజారి చెంబుని చరి దగ్గర పెట్టి వరుసగా నిలుచున్న పురుషుల దగ్గరికి వెళ్ళి జగదంబ మాతను స్తుతిస్తారు. స్తుతించడం ముగిశాక వారి కులదేవత అయిన జగదంబమాత నామమును, వారి ధర్మగురువుల నామాలతో స్తుతించడం ముగిస్తారు. కొంతమంది మగవాళ్ళు అక్కడ వరుసగా పెట్టబడిన పాత్రలనుండి కొంత ఖీర్ మరియు నల్లను తీసుకొని దేవాలయంలో ఉన్న వారందరికి పంచుతారు. ఇలా దేవాలయంలోని పూజలు ఘనంగా ముగుస్తాయి. ఈ పూజలు మధ్యాహ్నం వరకు కొనసాగుతుంది. సాయంత్రం నాలుగు గంటల నుండి సూరదాద పూజలు మొదలవుతాయి.

❖ ❖ ❖


Galaxy A12



### జగదాంబ భవాని దేవళ్ (ఆలయం) ప్రత్యేకత :

ఆ మహాత్ముని పూజించిన తరువాత వారి వంశం అభివృద్ధి చెందుతూ వచ్చింది. ఆ మద్దుల్‌తాండా వెలుగులతో వెదజల్లింది. కొంతకాలం తరువాత ఆ పరదేవత జగదాంబ భవాని పూజారి కలలో రావడం జరిగింది. అందరి కలలో రావడం వలన భవాని తన దేవాలయాన్ని కట్టించమని సూచించింది. ఆ పూజారికి మహా జ్ఞానాన్ని ప్రసాదించింది. ఆ పూజారి ఊరిలో ఉన్న పెద్ద నాయకులను కలిసి తనకి వచ్చిన కలను గురించి తెలియజేశాడు.

ఊరివాళ్ళు అందరు కలిసి ఒక మాటమీద బంజారా గురువైన సేవాలాల్ మహరాజ్ తరువాత వచ్చిన సంత్ రామ్‌రావ్ మహారాజ్‌ని దర్శించి తనతో చర్చించాలని 'మహూర్‌ఘడ్' వెళ్ళడానికి నిశ్చయించుకుంటారు. బంజారా ప్రతిఒక్కరు కూడా ఏడాదికి ఒకసారి ఆ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుంటారు. సంత్ రామ్‌రావ్ మహరాజ్ ఆ ఊరివాళ్ళతో ఇలా అన్నాడు. దుర్గాభవాని వచ్చి తనకి దేవాలయం కట్టించమని చెప్పింది, కాబట్టి మంచిరోజు చూసి దేవాలయం ప్రారంభించాలి. అదికూడా నేను మీకు మంచిరోజు చూసి చెప్తాను, అనిచెప్పారు. ఆ తరువాత సంత్ రామ్‌రావ్ మహారాజ్ 11.04.1982 రోజున శంకుస్థాపన జరపాలని చెప్పారు.



ఊరివాళ్ళు అందరు కలిసి దేవాలయం శంకుస్థాపన ప్రారంభాన్ని సంత్ రామ్‌రావ్ మహారాజ్ చేతుల మీదుగా జరిపించాలని, ఆరోజున శంకుస్థాపన ప్రారంభించారు. దేవాలయం ప్రారంభించిన తరువాత దాన్ని పూర్తిచేయడానికి ఆరు నెలలు పట్టింది. చివరికి 28.10.1982 రోజున దేవాలయం పూర్తయింది.









దేవాలయం పూర్తయిన తరువాత విగ్రహాన్ని తీసుకువచ్చి ఘనంగా ప్రతిష్ఠిస్తారు. మహాకాళి అయిన కాళికామాత జగదాంబ భవాని విగ్రహం ఎంతో సుందరంగా అలంకరించబడి ఉంది, మరియు ఎనిమిది చేతులతో దివ్య ఆయుధాలను ధరించినటువంటి సింహాన్ని ఆసనంగా స్వీకరించి మహా తేజస్సుతో ఆ విగ్రహము వెలుగుతుంది. దీనితోపాటు దేవాలయము ఒక ద్వారానికి ముందు నిర్మించబడ్డ ఛరి (హోమగుండం) తరువాత మొదటి మతగురువైన సేవాలాల్ మహారాజ్ విగ్రహం కూడా గుడిముందు కట్టించడం జరిగింది. బంజారా ప్రజలను ఏకతాటిపై నడిపించిన ఆ మహాప్రభువు విగ్రహాన్ని గుర్రాన్ని వాహనంగా యుద్ధానికి సిద్ధమవుతున్నట్టు ఒక చేతిలో (తల్వార్) ఖడ్గము పట్టుకున్నట్టు మరియు వెండి కిరీటాన్ని ధరించినట్టు విగ్రహాన్ని నిర్మించబడింది. సేవాలాల్ మహారాజ్ బంజారా ప్రజల గుండెల్లో ఒక విగ్రహంగానే కాదు ఒక దేవుడిలా నేటికి పూజింపబడుతున్నాడు. ఆ శక్తి స్వరూపిణి ఆలయం ముందు రెండు దిక్కులలో గజేంద్రుడు స్వాగతం పలికినట్టు నిర్మించబడి ఉంది. నందీశ్వరుడు ప్రశాంతంగా కూర్చున్నట్టు ఎంతో అందంగా నిర్మించి ఉంటుంది. తాబేలును కూడా సేవాలాల్ నందీశ్వరుడికి మధ్యలో ముందుచూపుకి సంకేతంగా నిర్మించబడుతుంది. ఇలా ఆ గుడిని పూర్తిగా నిర్మించి, గుడి ప్రారంభోత్సవానికి సంత్ రామ్‌రావ్ మహారాజ్‌ని పిలిపిస్తారు.

అలా గుడి ప్రారంభోత్సవాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరుపుతారు. ఇలా మొట్టమొదటిసారి చుట్టూ గ్రామాలు కొలిచేటట్టు మద్దుల్‌తాండాలో దేవాలయం నిర్మించబడింది. ఇలా అనేక గ్రామాల్లో దుర్గామాత పేరుగాంచిన దేవిలా కొలవబడుతుంది.

❖ ❖ ❖

### పూజారి భక్తి పొందడం :



మెగావత్ తోళ్యానాయక్

జగదాంబ భవాని కలలోకి వచ్చిన వ్యక్తిని గుడిపూజారిగా ఉంచారు. అతని పేరు మెగావత్ తోళ్యానాయక్. అతను సూరదాద మొదటి తమ్ముడైన సెట్య నాయక్, చాగ్రిబాయి పెద్దకొడుకైన సర్మన్ నాయక్, ఎంక్లిబాయి పెద్ద కొడుకు మెగావత్ తోళ్యానాయక్. తోళ్యానాయక్‌ను మద్దుల్‌తాండా జగదాంబ (దేవళ్) ఆలయానికి పూజారిగా ఉంచారు. తోళ్యానాయక్‌గారు ఎంతో చిత్తశుద్ధితో దేవికి నిత్యం పూజలు చేసేవాడు. అలా అతనికి జగదాంబ భవానిపై చాలా భక్తి ఏర్పడింది. ఆ పూజారి ఎంతో భక్తితో గర్భగుడిలో 1985 – 5 నుండి 41 రోజులు గర్భగుడిలో ధ్యానంలో నిమగ్నమైతారు. నలభై ఒక్కరోజుల తరువాత జగదాంబ భవాని భక్తిని, దానితోపాటు దివ్యదృష్టి అనుగ్రహం లభిస్తుంది.

ఆ దివ్యదృష్టితో జరగబోయే మంచి చెడులను ముందుగానే గ్రహించి ఊళ్ళో వాళ్ళందరికి సమాచారం అందించేవాడు. ఆ జగదాంబమాత స్వరూపిణి భక్తిని పొందడంతో ఎన్నోమంచి కార్యక్రమాలు నిర్వహించాడు.



ఆ పూజారి ఊరికి ఆపద సంభవిస్తుందంటే, అతను ముందుగానే గ్రహించి ఆపదను తొలగించేవారు. అతను చెట్లతో చేసిన మూలికలతో ఎందరో ప్రాణాలను కాపాడారు. ప్రతిక్షణం ఆ భవాని నామాలను జపిస్తూ ఉండేవాడు. అలా జగదాంబ భవాని అతని కలలోకి రావడం మొదలయ్యింది. ఆ కలలను ఊర్లోవారందరితో చెప్పేవాడు. పూజారి భక్తి భావం పొందడంతో తన కల ద్వారానే కాకుండా ఊర్లోవారందరికి ముందే అద్భుతాలను కళ్ళారా చూసేవారు. మద్దుల్‌తాండా ప్రజలు పూజారిలో 'పూనుకున్న' జగదాంబమాత చెప్పిన మాటలను నమ్ముతు ముందుకుసాగారు.

ఒకనాడు పూజారికి కలలో జగదాంబ భవాని మొదటి సుసంపన్నత భక్తుడైన 'సంత్ సేవాలాల్ మహారాజ్ మాలను' ధరించమని కలలోకొచ్చి చెప్పడంతో ఆ పూజారి ఊర్లో ఉన్న పెద్ద మనుషులను మరియు ఆ ఊరివారికి తెలియజేశాడు. ఆ పూజారి చెప్పిన మాటమీద జగదాంబమాత మరియు సేవాలాల్ మహారాజ్‌ని నమ్ముకున్నవారు సేవాలాల్ మాలను ధరిస్తారు. మగవారే కాకుండా అరవై సంవత్సరాలు పైబడిన స్త్రీలు కూడా మాల ధరిస్తారు. నలభై ఒక్క లేదా ముప్పై ఒక్క, ఇరవై ఒక్క, పదకొండు రోజులు సేవాలాల్ మహారాజ్ మాల ధరిస్తారు. పదకొండురోజుల పాటు సేవాలాల్ మాలను ధరిస్తారు. ఈ జగదాంబమాత మరియు సేవాలాల్ మహారాజ్ భజనలు చేసుకుంటూ దేవాలయం సన్నిధిలో ఉంటారు.



మద్దుల్ తాండాలో సేవాలాల్ మహారాజ్ మాలను శివరాత్రికి పదిరోజుల ముందు ధరిస్తారు. మాల వేసుకున్న పదకొండురోజుల పాటు ప్రత్యేకమైన పండుగను జరుపుకుంటారు. మాలను వేసుకునేవారు దగ్గరున్న పుణ్యక్షేత్రానికి వెళ్ళి మంగళస్నానాలు చేసి మాలను ధరిస్తారు. సేవాలాల్ మహారాజ్ మాలను తమకు ఇష్టమైన గులాబి రంగులోనే ఉంటాయి. ఆ వస్త్రాలు, పురుషులు గులాబిరంగులో వున్న కుర్తా, కింద గులాబిరంగులో ఉన్న లుంగిలను ధరిస్తారు. ఆడవారైతే సంప్రదాయకరమైన బంజారా దుస్తువులైన గాగ్రో, ఘూగ్టో మరియు కాంచ్లీ ఈ దుస్తువులన్ని గులాబిరంగులో ఉన్న దుస్తులను ధరిస్తారు. పూర్తి బంజారా అలంకారాన్ని పదకొండు రోజులపాటు అలంకరించుకుంటారు. ఇలా పూర్తి అలంకరించుకున్న స్త్రీ దేవతలా కనిపిస్తుంది. అలా స్త్రీలు, పురుషులు వరుసగా నిలుచుంటారు.

గుడి పూజారి వారందరికి వరుసగా మెడలో మాలనువేస్తారు. పూజారి కూడా మాలను ధరిస్తారు. మాల ధరించుకున్న స్త్రీలను ప్రతిఒక్కరు జగదాంబ భవానిలా భావిస్తారు. పదకొండు రోజులు భవాని లేదా యాడి అని పిలుస్తారు. పురుషులను సేవాలాల్ మహారాజ్‌లా భావిస్తారు. వారిని మహారాజ్ అని పిలుస్తారు. పదకొండు రోజులపాటు దీక్ష నియమావళిని పాటిస్తారు. అలా పుణ్యక్షేత్రాల నుండి ఊరి దేవాలయానికి చేర్చుతారు. అల పదకొండురోజుల పాటు ఆలయంలో ఉంటూ దైవ భక్తితో ప్రార్థిస్తూ ఉంటారు. గుడిలోపల ఆవరణలో సభ ఏర్పాటు చేసుకుంటారు. ఆ సభ మందిరంలో సేవాలాల్ మహారాజ్ యొక్క పటాన్నిపెట్టి అఖండ జ్యోతిని వెలిగిస్తారు. పదకొండురోజుల పాటు ఆ జ్యోతిని కొండెక్కకుండా కాపాడుకుంటారు. ప్రతిరోజు ఆలయంలోనే ఉంటూ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాతకు పూజలు చేస్తూ ఉంటారు. ప్రాత: కాలమున స్నానాది క్రియలను ముగించుకొని భవాని ఆలయం ముందు వరుసగా నిలుచొని దుర్గామాతను స్తుతిస్తూ పాటలు, భజనలు పాడుతారు. అలా స్తుతించడం పూర్తి అయ్యాక నిర్మించిన సేవాభాయ కుటీరమున వరుసగా నిలుచుండి పాటలు పాడుకుంటూ స్తుతిస్తారు. ఇలా మాలను వేసుకొని ప్రత్యేకమైన పండుగను చేస్తారు.



మద్దుల్ తాండా పూజారి చెప్పినట్టుగా మాలను ధరించిన వారందరు పాటిస్తారు మరియు వారందరు ఎన్నో అద్భుతాలను చూస్తారు. ఆ పూజారి కలల ద్వారా మరియు చూసిన అనేక ఆశ్చర్యకరమైన అద్భుతాలు జరిగాయి.

**మాలవేసుకున్న మూడోరోజు** జగదాంబ మాత మరియు సేవాలాల్ మహారాజ్ వారియొక్క పూజలు పూర్తయ్యాక మాల వేసుకున్న వారందరు దేవాలయం ముందు కూర్చుంటారు. గుడికి ఒక పక్క ఇత్తడి బిందెలో నీళ్ళను నింపి ఉంచుతారు. దాని పక్కన ఒక ఖాళీ ఇత్తడి చెంబు పెట్టబడి ఉంది. అది ఖాళీ చెంబు అని ప్రతి ఒక్కరికి తెలుసు. ఒక్కసారిగా పూజారిపై దేవతయిన జగదాంబ మాత పూనుకుంది. అలా భవాని పూనుకున్న పూజారి రౌద్రమైన గొంతుతో ఆ ఇత్తడిచెంబు వైపు చూపిస్తాడు. ఆ ఇత్తడి చెంబులో పాలు ఉంటాయి. ఇటు తీసుకురమ్మన్నాడు.

మిగతా మాల వేసుకున్నవారు గుడిలో పాలే లేవు అని చెప్తారు. తరువాత మళ్ళీ రౌద్రమైన గొంతుతో ఆ చెంబుని ఇటు తీసుకురండి, అందులో పాలు ఉన్నాయి అని చెప్తాడు. దానికి అందరు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆ పూజారి మళ్ళీ రౌద్రమైన గొంతుతో ఆ పాలను ఊరందరికి పంచండి అని చెప్పి స్పృహ కోల్పోయారు. కొద్దిసేపటి తరువాత స్పృహలోకి వచ్చారు. పూజారి అలా చెంబులో పాలతో నిండిపోవడం మహా ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇదంతా ఒక జగదాంబమాత మహిమ అని భావించారు. ఆ ఊరిప్రజలు అలా పూజారి దేవుడు పూనుకున్నప్పుడు చెప్పిన మాటను నమ్ముతారు. ఊర్లో ప్రతి ఒక్కరికి ఆ పాలను తీర్థంలా పంచుతారు.

**ఐదవరోజున మాల** వేసుకున్న వాళ్ళందరు దేవాలయం ముందు వరుసగా నిల్చొని దేవతను స్తుతిస్తూ ఉన్నారు. ఒక్కసారిగా పూజారిపై జగదాంబ మాత పూనుకుంది. పూజారి రౌద్రమైన గొంతుతో వేపకొమ్మలు అని గట్టిగా అనగానే వేపకొమ్మలను పూజారికి అందిస్తారు. వాటిని రెండు చేతులలో పట్టుకొని పూనుకుంటూ అలా వేపాకులను పక్కనపెట్టి, అందరు చూస్తుండగానే రెండు చేతులను దగ్గరికి చాచాడు.



ఆ చాచిన చేతుల్లో అందరు చూస్తుండగానే అకస్మాత్తుగా ఒక విగ్రహం చేతుల్లోనే వచ్చింది. రౌద్రమైన గొంతుతో ఈ విగ్రహం సరస్వతి దేవి విగ్రహం అని గట్టిగా చెప్పాడు.

పూజారి చేతిలో విగ్రహం రావడం ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. పూజారి చేతిలో ఉన్న విగ్రహాన్ని అందరు చూస్తారు, ఎంతో అద్భుతంగా ఉందని భావించారు. ఊరి నాయక్ చత్రునాయక్ గారు కూడా మాలను ధరిస్తారు. పూజారిని పూనుకున్న జగదాంబమాతను అడిగారు, "మాత ఈ సరస్వతి విగ్రహాన్ని ఏం చెయ్యాలి? అని ప్రశ్నించారు". అప్పుడు పూజారి చెబుతారు. నాకు మీరందరు ఎలా అయితే పూజలు (దుర్గామాతకు) చేస్తున్నారో, అలానే ఈ సరస్వతి విగ్రహానికి కూడా పూజలు చెయ్యాలి. దేవాలయం కట్టించాలి, అలా అనగానే మాల ధరించిన వాళ్ళలో ఒకరు ఇలా అంటూ... మాత మాకు ఈ సరస్వతి విగ్రహాన్ని కట్టించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

దేవాలయాన్ని కట్టించడానికి ఊరిలో సరిపడా స్థలం లేదు. అలా స్థలం లేదని ఊరి పొలిమేరలో ఆ విగ్రహానికి దేవాలయం కట్టించలేము, మాతా ఈ యొక్క సమస్యకు మీరే పరిష్కారం చూపించాలని చెప్పి వారి యొక్క రెండు చేతులను జోడించారు. అతను చెప్పగానే అకస్మాత్తుగా పూజారి చేతిలో ఉన్న విగ్రహం కాస్త సిరా లడ్డులా మారిపోయింది. ఆచేతిలో సిరాలడ్డు ఉండగానే ఆ మిఠాయి చేసిన లడ్డుని ఊర్లో ఉన్నవారికి పంచాలి అని అన్నాడు. అలా చెప్పి పూజారిగారు స్పృహ కోల్పోయారు. చేతుల్లో విగ్రహం రావడం లడ్డులా మారడం ప్రజలందరిని ఆశ్చర్యపరిచింది. పూనుకున్న దేవత మాటమీద ఊరి ప్రజలందరికి లడ్డుని ప్రసాదంలా పంచేశారు. ఊళ్ళో మాల వేసుకున్న సమయంలో ఎన్నో అద్భుతాలు జరిగాయి.

**ఆరవరోజు** జగదాంబ భవాని పూజారి కలలోకి వచ్చింది. ఆకాశంలో పెద్ద ఉయ్యాలను బంజారా ప్రజలు దేవుడిలా భావించే సేవాలాల్ మహారాజ్‌ను టోట్ల్యాలో (ఉయ్యాలలో) సేవాభాయను హాళావో, ఉయ్యాలలో వేసి ఆ భవాని మాత ఊపుతున్నట్టుగా కలలోకి వచ్చింది.

అదే కల మాల వేసుకున్న ఏడవ మరియు ఎనిమిదవరోజు కూడా వచ్చింది. దానితో ఆ పూజారి మాలవేసుకున్న వారికి మరియు ఊర్లో పెద్దమనుషులను దేవాలయంలోకి పిలిపించి చెప్తుండగా ఒక్కసారిగా పూజారిపై దేవత పూనుకుంది. మాల వేసుకున్న ఒక మహారాజ్ వేపకొమ్మలను తీసుకొచ్చి అతని చేతికి ఇస్తారు. అప్పుడు రౌద్రమైన గొంతుతో పూజారి తొమ్మిదవరోజున ఒక ఐదుగురిని పుణ్యక్షేత్రానికి వెళ్ళి గంగార్ పాని (గంగ నీళ్ళతో) నా దేవాలయాన్ని కడగండని, ఇంకో ఐదుగురిని ఊరిలో భిక్షలావో (ఊరిలో ప్రతి ఇంటికి వెళ్ళి భిక్షను తేవాలి) అని మరియు తెచ్చిన బియ్యంతో పదకొండవ రోజున అన్నదానం చెయ్యండి. ఇంకో ఐదుగురు లక్డీలావో వంటలకు (కట్టెలను తేవాలి) ఇంకో ఐదుగురు పదవరోజున ఘర్ ఘర్ మార్ బోగ్ లాగాడో అనగా ప్రతి ఇంటి ముందు నా భోగ్‌ని వెలిగించండి. పదకొండవ రోజుల టోట్ల్యా (ఊయలను) నా దేవాలయం ముందు వేపచెట్టుకు టోట్ల్యను కట్టండి.

ఆ టోట్ల్యాలో సేవాభాయను (సేవాలాల్ మహారాజ్) చిత్రపటాన్ని పెట్టి ఊయలను ఊపుతూ సేవాభాయను సేదతీర్చండి. ఇలా చెప్పి ఆ పూజారి మరియు అన్నదానం చెయ్యాలి అని చెప్పి పూజారి స్పృహ కోల్పోయారు. ఆ పెద్ద మనుషులందరు విచారించారు. ఆ భవాని సూచించినట్టు ఒక్కమాట జవదాటకుండ పూజలను ఘర్ ఘర్ లగడో, మరియు సేవాబాయర్ టోట్ల్యాను ఫెర్‌నో, అప్పటినుండి ఇప్పటి వరకు ఈ రెండు పూజలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుతారు. ఈ పూజలు శివరాత్రి రోజు టోట్ల్యా (ఊయల) పండుగను మరియు ముందురోజున ఘర్ ఘర్ భోగ్ లాగ్‌నో పండుగను నియమావళిని పాటిస్తారు. మాల వేసుకున్న పదకొండవ రోజున టోట్ల్యా పండుగతో ముగిస్తారు. మద్దుల్‌తాండాలో ప్రతిఒక్కరు ఈ పండుగను ప్రత్యేకమైనదని భావించి సంతోషంగా జరుపుకుంటారు. ఇవన్ని నమ్మశక్యంగా లేకపోయినా మద్దుల్ తాండాలో కళ్ళతో చూసిన అద్భుతమైన కార్యాచరణ నిజమైన సత్యాలు. మద్దుల్‌తాండా ప్రజలు విశిష్టమైన ప్రాధాన్యతను ఆ పూజారి చెప్పిన మాటలన్ని ఆచరణలో పెట్టారు. ఈనాడు ఆ మాటలన్ని అభివృద్ధి వైపు బాటలువేస్తున్నాయి.

### ఘుర్ ఘుర్ భోగ్‌లగావో :

ఘుర్ ఘుర్ భోగ్‌లగావో పండుగ అంటే జగదాంబమాతను ప్రతి ఇంటిలో పూజను చేయడం. భవాని కోరుకున్నట్టుగా ఘుర్ ఘుర్ భోగ్‌ని వెలిగిస్తారు. ఈపూజను టోట్ల్యా కంటే ముందురోజున మాలవేసుకున్న పదవరోజున ఈ పండుగను చేస్తారు. సేవాలాల్ మాలధరించిన ప్రతిఒక్కరు ప్రతి ఇంటికి డోలు వాయిస్తూ వెళ్ళటం మరియు కొంతమందికి దేవత పూనుకోవడం, సిరాలడ్డూ మహిమతో రావడం, ఇలా ఎంతో అంగరంగ వైభవంగా ఈ పండుగను చేసుకుంటారు. మద్దుల్‌తండా ఊరంత ఏకమై కనులకు విందుగా, డప్పు, డోలు వాయిస్తూ, పాటలు పాడుతూ, ఊరంతా తిరుగుతారు. ఇలా పండుగని విశిష్టంగా భావిస్తారు.



## ఈ పండుగను చేసేవిధానం :

మాలధరించిన పదవరోజున ఘర్ ఘర్ భోగ్‌లగావో పండుగను చేస్తారు. ఊళ్ళో ప్రతి ఇంటిముందు మాలవేసుకున్న మహారాజ్ మరియు భవాని డోలు, గంటీ వాయించుకుంటూ కొందరికి దేవత పూనుకున్న వాళ్ళు కూడా వెళ్తారు. మొదట ఇంట్లో వాళ్ళు ఇల్లంతా శుభ్రపరుచుకొని స్నానాదికార్యాలు పూర్తిచేసుకొని ఇంటి ద్వారానికి సూటిగా వాకిట్లో ఛరి (హోమగుండం తవ్వుతారు) ఆ తవ్వగా వచ్చిన మట్టిని ఛరికి ముందు ఆమట్టినంతటిని ఒక కుప్పగా పక్కకు పెడతారు. ఆ కుప్పమీద ఒక తులసిచెట్టుని నాటుతారు. తరువాత ఆ కుప్పముందు ఒక ఎర్రటిబట్టను పరుస్తారు. పరిచిన బట్టమీద ఎక్ పస్సీ చావల్ (దోసెడు బియ్యాన్ని) ఆ బట్టపైన వేస్తారు. ఆ బియ్యాన్ని వేశాక దుర్గామాత ఫోటోని పెడతారు. ఆ పటాన్ని పువ్వులతో, దీపాలతో, పండ్లతో ఆ దేవిని అలంకరిస్తారు. తవ్వుకున్న ఆ ఛరిలో మంటను వెలిగించి, ఛరిమీద సిరను వండుతారు. అలా ప్రసాదం చెయ్యటం పూర్తయ్యాక పితలేర్ పరాంత్ (ఇత్తడి కంచం) లో సిరాను తీస్తారు. ఒక లోటలో (చెంబులో) నెయ్యిని పెడతారు. ఇంకొక లోటలో మంచినీళ్ళను నింపుతారు. అలా ఊరిలో ప్రతి ఒక్కరు తయారుచేసి ఉంచుతారు. మాలవేసుకున్న వాళ్ళందరు ఘర్ ఘర్ భోగ్‌లగావో పూజను మొదలుపెడతారు. మాలవేసుకున్న వాళ్ళందరు జై భవాని! జై సేవాలాల్! నామస్మరణతో ఇంటికి వెళ్ళటం మొదలుపెడతారు. దీక్ష వేసుకున్న వారిలో కొంతమందికి జగదాంబ మాత పూనుకుంటుంది. పూనుకున్నవారి చేతికి వేపకొమ్మలను చేతికిస్తారు. వారిని ఇద్దరు మాలవేసుకున్న మహారాజ్‌లు పట్టుకొని, వారిని కూడా తీసుకెళతారు. అలా ఈ పూజను మొదట ఊరినాయక్ వారి ఇంటికి తీసుకెళతారు. నాయక్‌వారి ఇంటినుండి భోగ లగావో పూజ కార్యక్రమం మొదలుపెడతారు. డప్పు, డోలు, గంటీ వాయిస్తూ జై భవాని! జై సేవాలాల్! అంటూ ప్రతి గడపకు చేరుతారు. అలా ప్రతి ఇంట్లో పీటవేసి ఇంటిముందు వచ్చిన మహారాజ్ మరియు భవానీలను పీటమీద నిల్చోబెట్టి కాళ్ళు కడుగుతారు.

ఇంటిముందు అన్ని తయారుపెట్టుకున్న పరాంత్‌లో సిరాను, లోటలో ఘీ (నెయ్యి) ఇంకో లోటలో పాని (నీళ్ళను) ముందుగా ఒక మహారాజ్ భోగ్‌ని వెలిగించడం మొదలుపెడతారు. ఛరి దగ్గర ఉన్న ఎడమ చేతిలో ఘీ లోటను తీసుకొని ఆ చరిలో ధారగాపోస్తారు. తరువాత వెంట వెంటనే ఐదుసార్లు సిరను ఛరిలో వేస్తారు. ఆఖరిసారిగా నెయ్యిని ధారగా పోస్తారు.

ఒక్కసారిగా ఛరి నుండి అగ్ని వస్తుంది, దాన్నే 'భోగ్ వెలిగించడం' అని అంటారు. పక్క ఉన్న నీళ్ళ లోట ఛరికి కుడివైపు మూడుసార్లు ఎడమవైపు రెండుసార్లు నీళ్ళను ధారగాపోస్తారు. తరువాత ఇంట్లోకి తీసుకెళ్ళి చల్లుతారు. అలా నీళ్ళను ఎందుకు చల్లుతారంటే కీడు నాశనం అవుతుందని వారు నమ్ముతారు. దీక్షలో ఉన్న మహారాజ్ దేవత పటం దగ్గరపెట్టిన ఫలాలను తీసుకుంటారు. మహారాజ్ మరియు భవానిలను దేవతలుగా భావించి వారి కాళ్ళను మొక్కుతారు. ఆ ఇంట్లో ప్రతి ఒక్కరికి వారి దీవెనలను ఇస్తారు. అలా ఇంటిముందు భోగ్ పూర్తిచేసుకొని ప్రతి ఇంటికి భోగ్ వెలిగించుకుంటు వెళతారు. ఇలా పూజ పూర్తయిన ఇంటివారు కూడా మహారాజ్ వారి వెంటనే కాలినడకలతో డప్పు, డోలు, గంట్టి కొట్టుకుంటు, పాటలు పాడుకుంటూ వెళ్తారు.

జగదాంబ మాత పూనుకున్నవారు కొందరి ఇళ్ళలో ముందు భవిష్యత్తులో జరగబోయే ఆపదను మరియు మంచిచెడులను చెబుతారు. కొందరి ఇళ్ళలో భోగ్ వెలిగించేటప్పుడు ఆ ఇంటి స్త్రీలను కొంగు చాచమని అంటారు. ఆ కొండుచాచిన స్త్రీ కొంగులో దేవత పూనినవరు వేపాకు రిబ్బి కొంగులో వేయగానే అది కాస్త సతతో (మహిమతో) సిరా లడ్డూగా మారిపోతుంది. ఇలా జగదాంబమాత పూనుకున్నవారు కొన్ని అద్భుతాలను సృష్టిస్తారు. ఆ మద్దుల్‌తాండాలో కొందరి ఇళ్ళలోనే సంత్‌తో (మహిమతో) సిరా లడ్డు వస్తుంది.

భోగ్ లగావో పూజ ఆచరణలో వచ్చినప్పటి నుండి ఈనాటివరకు ఆ సిరాలడ్డు వస్తుంది. అలా స్త్రీ చాచిన కొంగులో లడ్డుని వేసి రౌద్రమైన గొంతుతో మీ ఇంట్లో ప్రతి ఒక్కరికి ఈ లడ్డుని పంచండి అని చెబుతారు. పూర్వం ఈ పండుగ మొదలుపెట్టినప్పటి నుండి నేటివరకు ప్రత్యేకంగా కొందరి ఇళ్ళలోనే వస్తుందని, అలా కొంగు చాచడం వేపాకును రిబ్బడం, ఆ రిబ్బిన ఆకుకాస్తా లడ్డుగా మారడం, ఇదంతా క్షణంలో జరుగుతుంది. ఇది ఒక మహాద్భుతంగా అనిపిస్తుంది. పూర్వం ఎప్పుడో జరిగిన కథ అని మనం నమ్మకపోవచ్చు, మనము కళ్ళతో చూసేవే నిజంగా నమ్ముతాము. మద్దుల్‌తాండాలో చూసిన ఎన్నోఅద్భుతాలు మహిమతో వచ్చినవి అనేకం ఇదంతా జగదాంబ మాత మహిమతోనే సాధ్యం.

భోగ్ వెలిగించుకుంటూ వెళ్ళేదారిలోదుర్గామాత పటం దగ్గర పెట్టిన పండ్లను తీసి జైభవాని జైసేవాలాల్ అంటూ మహారాజ్ ఆ పండ్లను ఒక్కొక్కటిగా వెనుక ప్రజలవైపు విసురుతారు. ఆ పండ్లను పట్టుకోవటానికి స్త్రీలు వారి యొక్క కొంగుచాచుతారు. ఎవరి కొంగులో ఆ పండ్లు పడుతుందో దాన్ని వారు మహా ప్రసాదంలా భావిస్తారు. ప్రతి ఇంట అంగరంగ వైభవంగా వెళ్తారు. ఊరిలో ఆఖరి ఇల్లు చేరేవరకు ఊర్లో ఉన్న ప్రతి ఒక్కరు ఆ మహారాజ్ వెనుకనే సాగుతారు.

❖ ❖ ❖

ఘుర్ ఘుర్ భోగ్ లగావో అనే పూజా కార్యక్రమాన్ని పూర్తిచేసుకొని వారందరు తిరిగి దేవాలయానికి చేరుకుంటారు. మహారాజ్ మరియు భవానిమాతతో పాటు ఊరంతా దేవాలయం దగ్గరికి చేరుతుంది. గుడిలో భోగ్‌భండార్ కార్యక్రమాన్ని మొదలుపెడతారు. దేవాలయంలో వండిన సిరాను ఊరిపూజారి పితలేర్ పరాంత్ (ఇత్తడి కంచంలో) తీస్తారు. ఒక లోటలో పాని (చెంబునీళ్ళు), ఇంకో లోట ఘీ (చెంబు నెయ్యి) ఛరి (హోమ గుండం) దగ్గర పెడతారు. వాటిని పెట్టిన తరువాత ముందుగా నెయ్యిలోటని తీసుకొని ఒక చేతితో లోటను పట్టుకొని ఇంకోచేతును అడ్డంపెట్టి నెయ్యిని ధారగా పోస్తారు. వెంటవెంటనే సిరాను ఐదుసార్లు ఛరిలో (హోమగుండం) వేస్తారు. నెయ్యిని ధారగాపోస్తారు. పక్కన పెట్టబడిన లోట పానిని (నీళ్ళ చెంబు) ఛరికి (హోమగుండం) కుడివైపు మూడుసార్లు, ఎడమవైపు రెండుసార్లు ధారగా చల్లుతారు. తరువాత మిగిలిన నీళ్ళను వరుసగా చల్లుకుంటూ వెళ్తారు. ఆ నీళ్ళను భోగ్ నీళ్ళుగా భావిస్తారు. భక్తి శ్రద్ధలతో దేవతను స్తుతిస్తారు. స్తుతించడం పూర్తయ్యాక సిరా ప్రసాదంగా అందరికి పంచుతారు. భక్తి శ్రద్ధలతో ఘుర్ ఘుర్ భోగ్ లగావో కార్యక్రమాన్ని ముగిస్తారు.



## సేవాలాల్ మహారాజ్ టోట్ల్యా పండుగ :

సేవాలాల్ మహారాజ్ టోట్ల్యా పండుగను మద్దుల్‌తాండా తప్ప వేరే ఊరివారు జరుపుకోరు. ఒక మద్దుల్‌తాండాకే పరిమితం అయిపోయింది. టోట్ల్యా హలావో అనగా సేవాలాల్ మహారాజ్ పటాన్ని టోట్ల్యాలో (ఊయలలో) హలాలో (ఊపుతూ సేద తీర్చడం). ఆపూజారికి జగదాంబమాత పూనుకొని చెప్పిన విధానంలోనే ఆ సేవాభాయ టోట్ల్యాను కట్టి అందంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలను చేస్తారు. ఈ సేవాభాయ టోట్ల్యాను ఒక మద్దుల్‌తండా ప్రజలు మాత్రమే నియమనిష్ఠలతో పండుగను జరుపుతారు. మరి ఎక్కడ టోట్ల్యా పండుగను జరుపుకోరు. ఈ పండగ మాల వేసుకున్న ఆఖరిరోజు పదకొండవ రోజున జరుపుకుంటారు. జగదాంబమాత పూనుకొని చెప్పిన మాటలను ఆచరణలో పెట్టిందే ఈ పండగ. నియమనిష్ఠలతో ఊరంతా ఏకమై జరుపుకుంటారు.



**టోట్ల్యా పండుగ జరుపుకునే విధానం :**

భోగ్‌లావో పండుగ పూర్తయ్యాక ఈ టోట్ల్యా పండుగ చేస్తారు. తొమ్మిదవరోజు ఐదుగురు పుణ్యక్షేత్రానికి వెళ్ళి తెచ్చిన గంగనీళ్ళతో దేవాలయాన్ని శుభ్రం చేస్తారు. ఇంకో ఐదుగురు అన్నదానాలకు కావాల్సిన వంటలను చేస్తారు. గుడిపూజారి జగదాంబమాతను అందంగా అలంకరిస్తారు. తరువాత టోట్ల్యాలో మెత్తటి వస్త్రాలను సేవాలాల్‌మహారాజ్ యొక్క పటాన్ని పెడతారు. ఆ మహారాజ్ పటాన్ని అందంగా పువ్వులతో అలంకరిస్తారు. ఫలహారాలను పెడతారు. ఊరిలో ఉన్న ఇంటి ఆడపడుచులు (కన్నెపిల్లలు) మంగళ హారతులని తీస్తారు. తరువాత మంగళ హారతులను ఇస్తారు. మాలవేసుకున్న ఇద్దరు టోట్ల్యాను వారి భుజాన వేసుకుంటారు. మంగళహారతులు పట్టుకున్న ఆడపిల్లలు టోట్ల్యా (ఊయల) ముందు నడుస్తారు. తరువాత టోట్ల్యాని భుజాన వేసుకొని మంగళహారతుల వెనక అడుగులు వేస్తారు. బంజారా అలంకరణ వస్త్రధారణలను ధరించుకున్న స్త్రీలు పాటలు పాడుకుంటూ ఆ టోట్ల్యా వెనక అడుగులు వేస్తారు.









అలా ఐదుసార్లు గుడిచుట్టు టోట్ల్యాని తిప్పి ఆ దేవాలయం ముందు ఉన్న వేపచెట్టుకు ఊయలను కడుతారు.

అలా అందంగా అలంకరించిన ఊయలకు పూజ మొదలుపెట్టేముందు ఊరి నాయక్ ఊయలకు దిష్టితీస్తారు. తరువాత జగదాంబమాతకు భోగ్‌భండార్ పూజను మొదలుపెడతారు. అది పూర్తయ్యాక సేవాబాయ టోట్ల్యాముందు కూడా భోగ్‌ని వెలిగిస్తారు. టోట్ల్యాని అందరు భక్తిశ్రద్ధలతో ఊపుతూ సేవాబాయను సేదతీరుస్తారు. ఊరివారే కాకుండా ఇతర ప్రాంతాలవారుకూడా టోట్ల్యాను దర్శించుకోవడానికి వస్తారు. అలా టోట్ల్యాలో ఉన్న సేవాలాల్ మహారాజ్‌ను ఊపుతూ సేదతీర్చడం ద్వారా సంతానం లేనివారికి సంతానం కలుగుతుందని, సేవాలాల్ మహారాజ్ దీవెనలు లభిస్తాయని గట్టిగా నమ్ముతారు. టోట్ల్యాలో ఉన్న సేవాలాల్ మహారాజ్‌ను పూజిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం పన్నెండుగంటలపాటు టోట్ల్యాని ఊపుతూ... పూజలను ముగిస్తారు. మాల ధరించుకున్న వారందరికి పదకొండు రోజులు పూర్తవుతుంది. మాలను తీయడానికి బంజారా వారి పుణ్యక్షేత్రానికి పౌరాఘడ్‌కు వెళ్ళి అక్కడ వారి మాలను తీసి జగదాంబ భవానిని దర్శించుకొని వారి ఇంటికి చేరుతారు. ఇలా ఎక్కడలేని ప్రత్యేకత మద్దుల్‌తాండాలోనే దాగివుంది. ఎన్నో నమ్మశక్యంగాలేని నిజాలు మద్దుల్‌తాండా ప్రత్యేకమైన పూజలుచేసే విధానాలు దాగివున్నాయి. ఇలా ఊర్లో వారందరు ఈ పండుగలను ఎంతో అంగరంగ వైభవంగా ఆనందంగా జరుపుకుంటారు.

❖ ❖ ❖





**బంజారా వేషధారణ**

బంజారాల సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు ఎంతో గొప్పనైనవి, ప్రత్యేకమైనవి. లంబాడీలలో పుట్టినప్పటినుండి చనిపోయేవరకు సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, జీవనవిధానం, పెళ్ళి, చావు అన్నీ ప్రత్యేకమైనవే.

ప్రాచీనమైన బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, వారు ధరించే వస్త్రాలతోనే ఉట్టిపడుతుంది. స్త్రీల వేషాధారణ అయితే చూడముచ్చటగా, కనులకు విందుగా కనిపిస్తుంది. వారి దుస్తులలోనే ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. బంజారా స్త్రీలు సంప్రదాయకమైన దుస్తులను స్వయంగా వారి చేతులతో తయారుచేసుకుంటారు. అల్లికలతో అల్లుకుంటారు. వారి చేతుల్లో ఎంతో అందమైన అల్లిక, కుట్టు దాగివుంది.









Archana Badavath







మగవారు మాత్రం హిందూ సంస్కృతి తగ్గట్టుగానే దోతి, చొక్కా రుమాల్ మరియు పాక్‌డి (తలపాగ) మాత్రం  మగవారి బంజారా సంస్కృతిని తెలుపుతుంది.



బంజారా స్త్రీల వస్త్రాలు పెట్యా (లెహంగా), కాంచ్లీ (రైకా), గుంగ్‌టో (తలమీద కప్పుకునే చున్నీ), వీటితోపాటు వారి వెండి అలంకరణ ఆభరణాలు ఉంటాయి. ఈ పెట్యా, కాంచ్లీ, ఘుంగ్‌ట్లోలను అద్దాలతో సెలి (రంగు రంగు ధారలతో) మరియు లల్డి (తెల్లని బంజారా పూసలతో), కోడి (గవ్వలు), తీత్రి (వెండితో చేసిన వంకీలు) తయారుచేయడానికి ఉపయోగించే వస్తువులు. వీటితో ఎంతో అందంగా తయారుచేసుకుంటారు. వీటిని ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటారు. ఈ వస్త్రాలే వారికి తమదైన ప్రత్యేకమైన ఔన్నత్యాన్ని చాటుతుంది. ఈ కాలంలో ఈ వస్త్రాలను ప్రత్యేకమైన పండుగలలో వివాహాలు మరియు సీత్ల, తీజ్ మరియు మౌలి ఇంకా ప్రతి చిన్న పండుగలలో ఈ వస్తువులను ధరిస్తారు. కానీ ప్రాచీనకాలంలో బంజారా స్త్రీలు ఈ వస్తువులను రోజువారిలో ధరించేవారు. ఈ దుస్తులను ఎందుకు ధరిస్తారు అంటే ఆనాటి గిరిజనులు అడవులల్లో నివసించేవారు. ప్రకృతిని నమ్ముకుని వారిజీవనాన్ని సాగించేవారు. మృగ జంతువుల నుండి తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ఇలా తమ చేతులతో అద్దాలను, గవ్వలను ఇంకా వస్తువులను ఉపయోగించి తయారుచేసుకునేవారు. ఈ వస్తువులు అన్ని జంతువుల నుండి తమకు రక్షణను కల్పిస్తాయని నమ్మేవారు. అందుకే గిరిజనులు తమ చేతితో నేసిన వస్తువులను ధరించేవారు. ఇలా ఈ వస్తువులు వారికి ఎంతో వన్నె తెస్తుంది.







**కాంచ్లీ ప్రత్యేకత :**

కాంచ్లీ (స్త్రీల యొక్క రైకా). ఆ కాంచ్లీ ఎంతో అద్భుతంగా తునుతారు (అల్లుకోవడం), చిన్న చిన్న అల్లికలకు ఒక కుట్టు కూడా తప్పపోకుండా కుట్టుకుంటారు. శిల్పి తన శిల్పాన్ని ఉలితో చెక్కుకున్నట్టుగా బంజారా స్త్రీలు సూదిదారాలతో నేసేవారు, కాంచ్లీని తయారుచేయడానికి వారికి నచ్చిన రంగులో బట్టను తీసుకొని ప్రత్యేకమైన కుట్టికలతో మొదలుపెడతారు. తెల్లనిదారంతో మాకీ కుట్టును మరియు రేలా కుట్టును వేస్తారు. ప్రాచీనమైన 'అల్లి' కుట్టును రంగురంగు దారాలతో నేస్తారు. వాటి మధ్య మధ్యలో 'రాంబంస్' ఆకారంతో అద్దాలను కట్టి సెల్లితో తూనుతారు (అల్లుకోవటం). కాచె (అద్దాలు) ఆ అల్లికుట్టు చుట్టు కాంచ్లీ మొత్తం తెల్లని మిళమిళ మెరిసే బంజారా పూసలను కట్టుకుంటారు. అద్దాల కింద తీత్రిని కడుతారు. ఇలా చూడ్డానికి ఎంతో గమ్మత్తుగా కాంచ్లీని తయారుచేస్తారు. ఎంతో క్షుణ్ణంగా కుట్టు కూడా తారుమారు కాకుండా ఎంతో ఓపికతో ఆ స్త్రీలు పూర్తిచేస్తారు.



❖ ❖ ❖

**పేట్యా ప్రత్యేకత :**

పేట్యా (లేహంగా) మనము ఎన్నో సంస్కృతి లెహంగాలను చూస్తుంటాము. అన్నింటికి మించి బంజారా పేట్యాకు ఎంతో ప్రత్యేకత ఉంది. బంజారా స్త్రీలు నడుమునుంచి పాదాల వరకు ఘరోగచ్ (గుబురు గుబురుగా) తమ చేతులతో తయారు చేసుకుంటారు. ముందువారు లేపోపై నాలుగు వరుసల కాచేల (అద్దాలు) కట్టు, ఒక ఇంచంత వెడల్పులో కాచేలను కట్టి ఆ కాచేపై రంగు రంగుల (సేల్లి) దారలతో కుట్టుతారు. తెల్లని బంజారా పూసాలను తూనుతారు. ఆ తరువాత లేపోవారి నడుము చుట్టూ వచ్చేలా ఉంటుంది. లేపో పూర్తయిన తరువాత చిట్‌ని తీసుకుంటారు.



చిట్ అంటే ఆ పేట్యాను తయారుచెయ్యటానికి తీసుకునేబట్ట. ఆ చిట్‌ని 8 మీటర్లు ఉంటుంది. 8 మీటర్లు తీసుకున్నాక దానికి ఒక కలర్ బట్టను తీసుకుంటారు. కలర్ బట్టను ఎందుకు తీసుకుంటారంటే, ఆ చిట్‌కి కింద చేనే వెయ్యడానికి, చిన్న చిన్న కుచ్చులతో ఆ చిట్‌ని కుడుతారు. లేపోపైన చిట్ కలిపేస్తారు. చిన్న చిన్న కుచ్చులతో కుడుతారు. అలా కుట్టడం ద్వారా ఆ గాంగ్రో ఫేరోగచ్ (గుబురుగా) తయారవుతుంది. అలా లేపోతో ఆ పేట్యాకి ఎంతో అందాన్ని తెచ్చిపెడుతుంది. ప్రతి ఒక్కరు పేట్యాపై ఆ లేపోలను వారే స్వయంగా లేపోలను తయారుచేసుకుంటారు. అలా కాంచ్లీ కింద పేట్యా ఎంతోనిండుగా కనిపిస్తుంది. అలా పూర్తిగా నిండుగా కనిపించడానికి ఘుంగ్‌టోను తలమీద కప్పుకుంటారు. ఇలా పూర్తి నిండు గౌరవంగా బంజారా స్త్రీలు కనిపిస్తారు.



## ఘుంగ్‌టో ప్రత్యేకత :

పేట్యా, కాంచ్లీ ఒక ఎత్తయితే ఘూంగ్‌టో ఒక ఎత్తు. బంజారా స్త్రీలు సంప్రదాయానికి తగ్గట్టుగా ఉంటుంది. ఘుంగ్‌టో అనగా తలమీద కప్పుకునే పైటలాంటిది. ఘుంగ్‌టో ఎంతో అందంగా తలభాగానికి గౌరవం తెచ్చేటట్టుగా వరి చేతులతో ఘూంగ్‌టోని తయారుచేస్తారు. ఆ ఘూంగ్‌టోని బంజారాస్త్రీలకు ప్రత్యేకమైన గౌరవాన్ని తెస్తుంది. ముందుగా ఘూంగ్‌టో తయారుచేయ్యడానికి ఒక అరచేత అంత బట్టను తీసుకొని ఆ బట్టపై చుట్టూ రంగు దారాలతో కుట్టి మధ్యలో వరుసగా రకరకాల ఆకారంలో ఉన్న కాచే (అద్దాలను) కడతారు. కట్టిన ఆ కాచేలను తెల్లని పూసలను ఆ కాచే చుట్టూ కట్టి రంగురంగుల దారాలతో అల్లుతారు. ఒకభాగం మొత్తం తిత్రిలను కడుతారు. (తిత్రిలు అంటే బంజారా స్త్రీలు అలంకారానికి ఉపయోగించే వుస్తువు) అలా పూర్తయిన తరువాత దాని టుక్రిని (పైట) జోడిస్తారు. అలా జోడించి కుట్టేదాన్నే ఘూంగ్‌టో అని అంటారు. పూర్తయిన ఘుంగ్‌టోని కాంచ్లీ, పేట్యా వేసుకొని ఘుంగ్‌టోని తలపై పెట్టుకొని ఒకకోనకు పేట్యాకు ఉన్న లేపోపై నడుము వరకు దాకా చెక్కుకుంటారు. ఇలా ఘుంగ్‌టోతో ఉన్న స్త్రీలు చూడముచ్చటగా కనులకు విందుగా కనిపిస్తుంది.







**సంచి (పొతడియ) :**

పేట్యా– కాంచ్లీ ఘుంగ్‌టో బంజారా స్త్రీల వస్త్రాలను వారి చేతులతోనే కుట్టుకుంటారు. ఈ పేట్యా, కాంచ్లీ, ఘుంగ్‌టో కాకుండా వారే స్వయంగా వారి చేతులతో బోడ్లసంచి దాన్ని స్త్రీలు ప్రత్యేకంగా డబ్బులు పెట్టుకోవడానికి ఉపయోగిస్తారు. వారి భాషలో సంచి లేదా పొతడియ అని అంటారు. ఆ సంచిని చేయడానికి మోచేతి అంత బట్టను తీసుకుంటారు. ఆ బడ్డ అడ్డంలో అరచేతి కొలత ఉండేలా మరియు ఐదు వరుసలుగా బట్టను తీసుకుంటారు. అలా ఐదు వరుసగా తీసుకున్న బట్టను రెండు పక్కలకు మరియు కింద భాగాన్ని కుడుతారు. అలా ఆ బట్టకు పక్కలకు మరియు కిందభాగం కుట్టడం వలన ముందు భాగాన్ని తెరిచి ఉంచుతారు. అలా ఆ సంచికి ఐదు ప్యాకెట్‌లు తెరిచి ఉన్నట్టు ఉంటుంది. ఆ పొతడియకు ముందు భాగానికి వారి అల్లికలతో అందంగా అల్లుకుంటారు. రెండు పెద్ద కాచే (అద్దాలను) పోతడియకు ముందు భృాగానికి కుడతారు. ఆ కుట్టిన అద్దాలపై రంగురంగుల దారాలతో తునుకుంటారు (అల్లుకోవడం). తునడం పూర్తయిన బంజారా పూసలను అద్దాల చుట్టూ గమ్మత్తుగా పూసలను కుట్టుకుంటారు. ఆ పోతడియ కింద భాగానికి వరుసగా తీత్రీలను కడతారు. అలా ఆ పోతడియ ప్రతిరోజు వారు డబ్బులు పెట్టుకోవటానికి ఉపయోగిస్తారు. ఆ పోతడియ పేట్యాకి నడుము దగ్గర ఆ స్త్రీలు చెక్కుకుంటారు.

❖ ❖ ❖



**బంజారా అలంకరణ :**

కాంట్లే, పేట్యా, ఘుంగ్‌టో మరియు పోతడియ స్త్రీ వస్త్రాలయితే వారి పూర్తి అలంకరణ వస్తువులు అద్భుతంగా ఉంటాయి. వారి అలంకరణకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. అవి సంస్కృతి, సంప్రదాయాలు ఒక ఎత్తు అయితే బంజారా స్త్రీలు ధరించే వస్త్రాలు మరియు వారి ఆభరణాల అలంకరణ విధానం చూడముచ్చటగా కనులకు విందుగా కనిపిస్తుంది. కాంచ్లీ (రైకా), ఘుంగ్‌టో (పైట), పేట్యా (లేహంగా) వస్త్రాలుగా ధరిస్తారు. తరువాత అలంకరణ వస్తువులు నాకెమా భూరియా (ముక్కుపుడక), కానేమా కమ్మల్ (చెవిలో కమ్మలు), టాగేమా కస్సే (బట్టతో కూడినది). కాళ్ళకు కడియాలు మరియు టాంగేమా వాంక్డీ (గజ్జల చప్పుల్లతో కూడిన అలంకరణ ఆభరణం) మాతెమ చోట్లా (తలవెంట్రుకలకు రెండు వైపుల చెవి కణతి భాగంలో జడలకు క్రిందికి వేలాడే మువ్వలతో కూడిన వెండి ఆభరణం టోప్లి). చేతినిండా బలియాలను వేసుకుంటారు. మోచేతికి కసోట్యాను కట్టుకుంటారు. మెడలో వెండితో చేసిన హస్లోను వేసుకుంటారు. నడుముకు పోతడియ, వీటితోపాటు ఇంకా కొన్ని అలంకరించుకునే ఆభరణాలు ఉంటాయి.

❖ ❖ ❖



బంజారా పూర్తి అలంకరణ ఆభరణాలు ప్రతిఒక్క బంజారా స్త్రీల దగ్గర ఉంటుంది. వీటిని ఆడపిల్ల పెళ్ళిరోజు ముందు అంటే వరుడువచ్చే రోజు ఈ బంజారా అలంకరణ వేస్తారు. వీటిని ఆడపిల్ల అత్తగారికి పెళ్ళికి కానుకగా ఇస్తారు. ప్రతి ఒక పండుగకు వీటిని ధరిస్తారు. బంజారా స్త్రీలను వారి అలంకరణను సౌభాగ్యంగా భావిస్తారు. కాని నేటి తరంలో బంజారా స్త్రీల వస్త్రధారణ, అలంకరణ, చీరకట్టుకు మారిపోతున్నారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానంలో ఎన్నో మార్పుచేర్పులు చోటుచేసుకుంటున్నాయి. అయినప్పటికి లంబాడాలు (బంజార) సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విలసిల్లుతూ ఉంటుంది. ఇదే నా బంజారా జాతి సంప్రదాయం.





Archana Badavath

**పూల్యా, గన్నో ప్రత్యేకత :**

బంజారా సంస్కృతి సంప్రదాయాల్లో ఈ పూల్యా, గన్నో ఎంతో పూజనీయమైనవిగా భావిస్తారు. పూల్య గన్నోని చాలా విశేషమైన ప్రాధాన్యత కలిగి ఉంది. బంజారా స్త్రీలు వాటిని తమ చేతులతో తయారుచేసుకుంటారు. ప్రాచీనమైన అల్లికలతో కుడుతారు. బంజారా స్త్రీలు వాటిని తయారుచేసేటప్పుడు పాటలను పాడుకుంటూ తయారుచేస్తారు.



**పూల్యా (చుట్ట) :**

పూసలు (ఉలన్) ఖాది దారాలతో తయారుచేయబడినది. వివిధ సంస్కృతుల్లో చుట్టాని సాధారణంగా బరువున్న వస్తువులను మోయడానికి తలమీద ఉపయోగిస్తారు. కానీ గిరిజనులు వారి పండుగల కోసం ఎంతో అందంగా తయారుచేసుకున్న వస్త్రాభరణమే ఈ పూల్యా, గన్నో. పూల్యామీద గన్నో కప్పుకొని మరియు నీళ్ళ బిందెలను పెట్టుకొనేటప్పుడు పూల్యాని కింది చుట్టల ఉపయోగించి దాని మీ గన్నోని కప్పుతారు. అలా పూల్యా గన్నోని అంటే ఎటువంటి కీడు జరగకుండా వీటిని ఉపయోగిస్తారు.

**తయారుచేసే విధానం :**

పూల్యా, గన్నోని బంజారా స్త్రీలు ఎంతో కళానైపుణ్యంతో ప్రాచీనమైన అల్లికలతో ఎంతోఅందంగా స్వయంగా వారి చేతులతో తయారుచేస్తారు. సేల్లి (రంగు రంగుల దారాలు) కాచే (అద్దాలు), కోడి (గవ్వలు) మరియు తెల్లని పూసలతో వీటిని తయారుచేస్తారు. ముందుగా పూల్యా, గన్నోని రెండు నూతన (కొత్త) బట్టని తీసుకొని పూల్య తయారుచేసుకోవడానికి బట్టను చతురస్రంలా తయారుచేస్తారు. గన్నోని తయారుచెయ్యటానికి బట్టను దీర్ఘచతురస్రంలా తయారుచేస్తారు. ఆ బట్టలమీద వారి అల్లికలను మొదలుపెడతారు. ముందుగా రేలా (గొలుసుకట్టు) చుట్టురా కుట్టి మొదలుపెడతారు. తరువాత మాకీ (ముడికుట్టు) కుట్టును చుట్టుర రేలా కుట్టు తరువాత కడుతారు. అల్లికూడా ఒక కుట్టు అల్లిను సేల్లితో అంటే రంగురంగు దారాలతో అల్లుతారు. ఆ అల్లి మధ్యమధ్యలో కాచేలను (అద్దాలు) కడతారు. ఆ కట్టిన కాచేలను (అద్దాలు) చుట్టు సేల్లితో (రంగురంగు దారాలతో) నేస్తారు. తరువాత తెల్లని బంజారా పూసలను కాచేచుట్టు కడతారు. అల పూల్యగన్నో మధ్యలో కుట్లతో పూర్తిచేస్తారు. పూల్య, గన్నో చుట్టూ కోడి (గవ్వలను) కడతారు. పూల్య నాలుగువైపులా కోడి (గవ్వల) జమ్కీలను పుల్యకి రెండువైపులా కడతారు. గన్నో పూల్యని ఎంతో అందంగా చిన్నకుట్టు కూడా తేడారాకుండా ఎంతో జాగ్రత్తగా ఓపికతో అందరికి ఆకర్షణీయంగా తయారుచేస్తారు.





**పూల్య, గన్నోని ఉపయోగించే సందర్భాలు :**

**సీత్ల భవాని పండుగ :**

పూల్య గన్నోని సీత్ల పండుగ రోజు సీత్ల భవానికి ప్రసాదాన్ని తీసుకెళ్ళేటప్పుడు ఉపయోగిస్తారు. ఒక పిత్తలేర్ (ఇత్తడి పళ్ళెంలో) దేవి మాతకు చేసిన ప్రసాదాన్ని నెత్తిమీద పూల్య పెట్టుకొని దానిమీద పళ్ళెం పెట్టి ఆ పళ్ళెంపై పూల్యని కప్పుతారు. అలా ఇంటినుండి పూల్య గన్నోతో తీసుకెళ్ళిన ప్రసాదాన్ని సీత్ల భవానిముందు సమర్పిస్తారు.



**తీజ్ పండుగ :**

తీజ్ పండుగ మొదటిరోజు నుండి చివరిరోజు వరకు అంటే తొమ్మిదిరోజుల వరకు పూల్యా, గన్నోలను ఉపయోగిస్తారు. తీజ్‌కు నీళ్ళు తేవడానికి పూల్య, గన్నోతోనే మొదలుపెడతారు. ప్రతిరోజు పెళ్ళికాని ఆడపిల్లలు పూల్య పెట్టుకొని వరుసగా రెండు బిందెలు పెట్టి ఆఖరి బిందెపై గన్నోని కప్పి తీజ్‌కోసం నీళ్ళను తెస్తారు. ఇలా తీజ్ పండుగ ఆఖరి రోజున పూల్యను ఉపయోగిస్తారు. పెళ్ళికాని ఆడపిల్లలు ముందుగా పూల్యను పెట్టుకొని తీజ్ బుట్టని నెత్తిమీద పెట్టుకొని తీజ్‌పండుగ ఘనంగా జరుపుకుంటారు.



**మవులి పండుగ :**

మవులి పండుగ అంటే అమ్మవారిని పూజించడం. మవులి పండుగలో తొలిసారి అమ్మవారి వెండి విగ్రహాన్ని ఇంటికి తెచ్చినప్పుడు ఇంటి ఆడపిల్ల పూల్య, గన్నోతో ఒక పళ్ళెంలో మవులి దేవతకు సంబంధించిన వస్తువులను నెత్తిమీదపెట్టి, పళ్ళెంలో మవులి విగ్రహాన్ని పెడతారు. తరువాత ఆ మవులి పళ్ళెం మీద గన్నోని కప్పుతారు. అలా నెత్తిమీద పెట్టుకున్న ఆడపిల్లని గడప ముందు నిలుచోబెట్టి, కాళ్ళను కడిగి, కుడి కాలితో ఇంట్లోకి ఆహ్వానం పలుకుతారు. అలా మవులి పండుగరోజు పూల్య గన్నో చాలా ప్రాధాన్యంగా ఉపయోగిస్తారు. బంజారా ప్రజలు మవులి దేవతను ప్రత్యేక దేవతగా నమ్ముతారు. ప్రతి యేటా మవులి దేవతకు పూజలు చేస్తారు.



**పెళ్ళిలల్లో :**

పెళ్ళిలల్లో పూల్య, గన్నోని ఉపయోగిస్తారు. వరుడు పెళ్ళి కూతురు ఇంటికి వచ్చేటప్పుడు వరుడి బంధువులను ఊరిలో ఉన్న దేవాలయం దగ్గర కూర్చోబెడతారు. వారిని పెళ్ళికూతురు కుటుంబసభ్యులు, బంధువులు ఘనంగా ఎదర్ లావో (స్వాగతం చెప్పడం) జరుగుతుంది. ఎదర్ లావో కార్యక్రమంలో పెళ్ళికూతురి చెల్లెలు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలా స్వాగతం చెప్పడానికి ముందుగా పెళ్ళికూతురి చెల్లెకు పూల్య పెట్టి వరుసగా తలపై రెండు బిందెలను పెట్టి ఆఖరి బిందెపై గన్నోను కప్పుతారు. ఆ నీళ్ళ బిందెలను దేవాలయంలో ఉన్న వరుడి దగ్గరికి భాజా భజంత్రీలతో, మంగళ హారతులతో స్వాగతం చెప్పడానికి వెళతారు. ముందుగా పెళ్ళికూతురి చెల్లెని ఆ బిందెల్లో ఉన్న నీళ్ళను తేవడం సంప్రదాయంగా వస్తుంది. అలా పూల్య, గన్నోతో తీసుకువస్తున్న బిందెలను వరుడు అందుకొని ఆఖరి బిందెల్లో కానుకగా డబ్బులను వెయ్యాలి. అలా ఆ బిందెలను అందుకోడానికి పెళ్ళి కొడుకును నానారకాలుగా ఆటపట్టిస్తూ ఉంటారు. పాటలు పాడుకుంటూ తిడతారు. ఆఖరికి ఆ బిందెలను పెళ్ళికొడుకు కిందికి దించుతారు. తరువాత పెళ్ళికూతురి చెల్లి పెళ్ళి కొడుకుకు నీళ్ళను అందిస్తుంది. ఇలా ఘనంగా వరుడిని పెళ్ళికూతురి ఇంటికి తీసుకెళతారు.



ఇలా ప్రతి పండుగలో పూల్య గన్నోని ముఖ్యంగా ఉపయోగిస్తారు. బంజారా స్త్రీల ప్రతి ఇంట్లో ఈ పూల్య, గన్నో ఖచ్చితంగా ఉంటుంది. స్త్రీలు వాటి తమ చేతులతో తయారుచేస్తారు. వీటిని ఎంతో విశిష్టంగా భావిస్తారు. ప్రతి బంజారా ఆడపిల్లకు కట్న కానుకగా భావించి పెళ్ళిలలో ఒకగుర్తుగా వీటిని ఇస్తారు. ఈ పూల్య గన్నోని ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటారు. వీటిని కాపాడుకోవడమే బంజారా స్త్రీలు తరతరాలుగా బాధ్యతగా భావిస్తారు. పూల్య, గన్నోలు పూజనీయమైనవి అని గిరిజనులు నమ్ముతారు.

❖ ❖ ❖



**సీత్ల పండుగ :**

సీత్ల భవాని పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే పండుగ. ఈ పండుగ బంజారా ఔన్నత్యాన్ని చాటుతుంది. ఈ పండుగ పంట పొలాలు సాగుచేసే ప్రారంభంలో ప్రారంభమవుతుంది. దీనిని ఆషాఢ మాసంలో ఒక మంగళవారం రోజు మాత్రమే జరుపుతారు. ప్రతి సంవత్సరం మంగళవారం జరపడం ఆనవాయితీ. ఆరోజు అమ్మవారు ఆదరించే రోజు, కనుక మంగళవారం రోజు ఆ పండుగను జరుపుకుంటారు. ఇది లంబాడీల పండుగలలో మొదటిపండుగ.








D1.7.2021



**సీత్ల పండుగ చేసుకునే విధానం :**

ఈ పండుగలో భాగంగా తండాల సరిహద్దుల్లోని పొలిమేర వద్ద సీత్లభవానిని ప్రతిష్టిస్తారు. పురుషులంతా డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళ్ళు, మేకలు, మహిళలు, యువతులు వారి ఇంటివద్ద ప్రసాదాలను చేస్తారు. గుగ్రీ (అనగా గుగ్గిళ్ళు) మరియు లాప్సీ (బెల్లం అన్నం) వాటిని ఒక ఇత్తడి కంచంలో వేస్తారు. తరువాత రెండు ఉల్లిపాయ మరియు ఒక రూపాయి బిళ్ళ మరియు నీళ్ళ చెంబును వాటిమీద గన్నేని కప్పుతారు. అలా యువతుల నెత్తిమీద ముందుగా పూల్యాను పెట్టి తరువాత గన్నేతో కప్పిన కంచాన్ని పెడతారు.







గన్నోతో ఎందుకు తీసుకువెళతారంటే (ప్రకృతి) వనదేవతలకు సమర్పించే నైవేద్యం దిష్టి తగలకుండా కప్పుతారు. ఊరిపిల్లలు ఇత్తడి కంచంలో ప్రసాదాన్ని తీసుకొని నృత్యాలు చేసుకుంటూ ఆ ఆడపిల్లలు వాటిని అమ్మవారి దగ్గరికి తీసుకువెళతారు. ఈ కార్యక్రమాన్ని అందరు కలిసి పాటలు పాడుకుంటూ, సీత్ల భవాని దగ్గరికి వెళ్ళి ప్రత్యేకపూజలు చేస్తారు. తరువాత ఆడవారు వారినెత్తిమీద నైవేద్యపు కంచాన్ని పెట్టుకుంటారు. ఆ నీటి చెంబును సీత్ల భవాని ఎదురుగా లక్కడ్ దేవతకు అభిషేకంగా పోస్తారు. కోళ్ళు, మేకలను బలి ఇచ్చి వాటిపైనుంచి పశువులను దాటిస్తారు.

ఇలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండుతాయని బంజారా వారి నమ్మకం. దేవతను పూజించే క్రమంలో పెద్ద మనిషిని ఊరి నాయకుడిని పూజారిగా ఉంచి అతని చేతులమీదుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఎక్కువగా పశుసంపద వృద్ధి చెందాలని, తండా ప్రజలందరిని దేవత సల్లగా ఉండేలా దీవించాలని, పశువులు ఎలాంటి రోగాల బారినపడకూడదని, ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలని తండావాసులు వారి పశువులను ఒకేచోట చేర్చి అందరూ కలిసి భవాని దేవతను పూజిస్తారు.





తండాల్లో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు, దూడలకు పాలు సరిపోతూ ఉండాలనీ, గడ్డి బాగా దొరకాలనీ, క్రూరమృగాల బారిన పడకుండా ఉండాలని, అటవీ సంపద తరగకూడదని మొక్కులను తీర్చుకుంటారు. ఆరోజు గిరిజన ప్రజలు ఎంతో అందంగా పూజించి తమ కోరికలను తీర్చమని సీత్ల భవానికి మొక్కుతారు. లంబాడీలు ఎంతో అందంగా, సంతోషంతో జరుపుకుంటారు. ఇలాంటి పండుగలు బంజారా జాతిలో మాత్రమే కనబడుతుంది. ఎవరికి ఊహకందని పండుగగా ఎంతో అద్భుతంగా జరుపుకునే పండుగ.



**తీజ్ పండుగ :**

గిరిజన తండాలలో తీజ్ పండుగ ఎంతో ఘనంగా జరుపుకుంటారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నెలవు తీజ్ పండుగ. ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది. తీజ్‌ను తొమ్మిదిరోజులపాటు పూజించి చివరిరోజు ఆ వేడుకలు మిన్నంటుతాయి. ప్రతి ఏటా శ్రావణమాసంలో జరిగే తీజ్ సంబరాలు అంబరాన్ని అంటుతాయి.

వర్షాకాలంలో ప్రారంభమైన సీత్ల పండుగ తరువాత తీజ్ పండుగ ప్రారంభమవుతుంది. పెళ్ళికాని యువతులు తండాలో ప్రతి ఇంటికి వెళ్ళి విరాళాలు సేకరించి పండుగకు అవసరమైన గోధుమలు, శనగలను తీసుకువస్తారు. నిర్ణయించిన రోజు సాయంత్రం గోధుమలను నానబెడతారు. తీజ్‌లను మొలకెత్తించడానికి అవసరమయ్యే బుట్టలను సోదరులు అడవిలో దొరికే మసేరు తీగతో అల్లుతారు. బుట్టలో పుట్ట మట్టి ఎరువు కలుపుతారు. కులదేవతైన తుల్జాభవాని, సేవాభాయ మరియు సీత్ల భవాని పేర్లతో బుట్టలో మొదట తండా నాయకుడి చేత ఎరువు కలిపిన మట్టిని వేస్తారు. ఆ తరువాత నానబెట్టిన గోధుమలను చల్లుతారు. తొమ్మిదిరోజుల పాటు ఉపవాస దీక్షలు ఉంటూ ప్రతిరోజు మూడుపూటల మొలకలకు నీళ్ళు పోస్తూ పూజలు చేస్తారు. ఒక అమ్మాయి నాయకురాలిగా వ్యవహరిస్తుంది.











**పండుగ ముఖ్య ఉద్దేశం :**

వర్షాలు సరిగ్గా కురవాలని, అందరూ సుఖ సంతోషాలతో మంచిగా వర్ధిల్లాలని జరుపుకుంటారు. పెళ్ళికాని యువతులంతా బావిదగ్గరకు వెళ్ళి పరిశుభ్రమైన ఇత్తడి బిందెల్లో నీళ్ళు తెచ్చి పాటలు పాడుతారు. నీళ్ళను తీసుకొని వచ్చేటప్పుడు పాటలతో సేవాలాల్‌ను కొలుస్తారు. తొమ్మిదిరోజుల పాటు ఆడపిల్లలు ఉపవాసం ఉంటారు. జుట్టును ముడివేయద్దు, అల్లకూడదు అనే నియమాలు ఉంటాయి. తొమ్మిదిరోజుల పాటు ఎలాంటి మాంసాహారం తినకూడదు. తీజ్ మంచిగా పెరిగితే పెళ్ళికాని యువతులకు మంచివరుడు వస్తాడని అనుకుంటారు. పాడిపంటలు మంచిగా ఉండాలని అనుకుంటారు. సిరిసంపదలతో గ్రామప్రజలందరూ తులతూగాలని కోరుకుంటూ ఎంతో ఘనంగా చేసుకుంటారు.





# ఘనంగా తీజ్ పండుగ



మధుల్ తండాలో గోధుమ బుట్టలతో మహిళలు



ఇందిరానగర్ తండాలో..

**ధర్పల్లి, న్యూస్‌టుడే:** గుడితండా, ఇందిరానగర్ తండా, మదుల్‌తండాల్లో గిరిజనులు తీజ్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. యువతులు, చిన్నారులు గోధుమ బుట్టలను తలపై పెట్టుకొని నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా స్థానిక చెరువు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. తండా పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

**ఇందల్‌వాయి:** మండలంలోని గన్నారంలో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని గ్రామస్థులు గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించారు. కప్పతల్లిని ఊరేగించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని కోరుకున్నారు.



నీళ్లతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్థులు



**పండుగను చేసుకునే విధానం :**

తీజ్ బుట్టలలో గోధుమలను వేసి తండా నాయకునికి ఇంటి ముంగిట్లో వేదికపై గోధుమ బుట్టలను పెడతారు. మరుసటిరోజు నుంచి తొమ్మిదిరోజులపాటు రోజుకు మూడుసార్లు అమ్మాయిలు బుట్టలో నీళ్ళుపోస్తూ పాటలు పాడుతారు. తీజ్ పండుగను సేవాబాయ దాండియాడి అనే దేవత జరిపిస్తుందని, తీజ్ బుట్టలను పెట్టించిన దేవతనే స్వయంగా ఈ పండుగను జరిపిస్తుందని గిరిజనులు విశ్వసిస్తారు. ఏడోరోజు బమ్మోళి అనే కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతిఇంట్లో బియ్యం పిండిలో చుర్మో రొట్టెలు చేసి వాటిని బెల్లంతో కలిపి ముద్దలు చేస్తారు.









Archana Badavath

మరోవైపు తీజ్ ఉన్న ఇంటి ఆవరణలో సేవాబాయి, మెరామల పూజను నిర్వహిస్తారు. మెరమ్మల పూజ ఇంటిముందు జొన్నలు నింపిన గోనెసంచులు ఉంచి దానిపై ఒక చిన్నబిందెల్లో నీళ్ళుపోసి అందులో వేపమండలు వేస్తారు. మేకపోతులను తెచ్చి గోనె సంచులకు ఎదురుగా నిలబెట్టి దానితలకు కాళ్ళకు పసుపురాస్తారు. నోటిలో నీళ్ళు పోస్తారు. మెరమ్మతల్లికి బలి ఇవ్వడం లంబాడీల ఆచారం. దేవాలయం దగ్గర ఆడపిల్లలు ఊయలకట్టి ఎంతో సంతోషంగా ఆట, పాటలతో సందడిగా తీజ్ పండుగను జరిపిస్తారు.















ఎనిమిదోరోజు సాయంత్రం నుండి ఘన్‌గోర్ పండుగను మొదలుపెడతారు. ఆడపిల్లలు వారి సోదరులతో కలిసి బంకమట్టిని తెస్తారు. ఆ బంకమట్టితో పార్వతీ పరమేశ్వరులుగా భావిస్తారు. వాటిని గౌరిగౌర (శివపార్వతి)గా పేర్లుపెట్టి ఆ బొమ్మలకు మంచిగా అలంకరించి వాటికి పూజలు చేస్తారు. ఆ బొమ్మలను భక్తిశ్రద్ధలతో భోగ్‌ను వెలిగిస్తారు. మంచి వరుడు రావాలని ఆ బొమ్మలను ఆదరిస్తారు. తరువాత ఆ బొమ్మలని ఆట, పాటలతో వాటిని చెరువులలో నిమజ్జనం చేస్తారు. తొమ్మిదిరోజుల తరువాత తీజ్‌ని నిమర్జనం వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. గోధుమలు మొలకలను తండాలోని ఆలయంవద్ద ఒకచోట చేర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తారు.









నిమజ్జనం జరిపే చివరిరోజు వేడుకలు కన్నుల పండుగగా మిత్రులను ఆహ్వానిస్తారు. చదువుల కోసం ఉద్యోగరీత్యా పట్టణాలు, నగరాల్లో స్థిరపడ్డవారు సైతం తీజ్‌పండుగ కోసం తండాలకు చేరుకుంటారు. ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా బయల్దేరుతారు. నిమర్జనం బుట్టల్ని పట్టుకొని పెళ్ళికాని యువతులు బోరున విలపిస్తారు. ఎందుకంటే వచ్చే సంవత్సరంలో పెళ్ళి అవుతుంది, అని పండుగను జరుపుకుంటారో లేదో అని ఏడుస్తారు. నారు మొలకలను సోదరులకు ఇచ్చి ఆపదలో రక్షించాలంటూ ఆశీస్సులు తీసుకుంటారు.

నిమర్జనం తీజ్ బుట్టని నీళ్ళలో వదిలేస్తారు. నిమర్జనం చేశాక ఇంటి మహాలక్ష్మి అయిన వారి సోదరి కాళ్ళను తన సోదరుడు కడుగుతాడు. దీంతో తీజ్‌పండుగ ముగుస్తుంది. కొన్ని చోట్ల గ్రామ కమిటీలు ఈ పండుగ నిర్వహిస్తుండగా మరికొన్ని చోట్ల గిరిజనులు ఈ ఆచారాన్ని ప్రతిఏటా కొనసాగిస్తున్నారు.




PUMA
narzo Shot on realme narzo 20





**కృతజ్ఞతలు :**

మద్దుల్‌తాండ ఊరి ప్రత్యేకతను మరియు బంజారా సంస్కృతి సంప్రదాయాలను, కట్టుబాట్లను, ప్రత్యేకమైన పండుగలను, సూరదాద దివ్యచరిత్రను వివరంగా చెప్పినవారికి నా యొక్క హృదయపూర్వక

**కృతజ్ఞతలు :**

1. మెగావత్ చత్రునాయక్
2. మెగావత్ నంద్యానాయక్
3. మెగావత్ సేట్యానాయక్
4. బాదవత్ గజన్‌లాల్
5. బాదావత్ చందులాల్
6. మెగావత్ శంకర్ నాయక్
7. దారావత్ దేస్యేనాయక్
8. మెగావత్ మోహన్ నాయక్
9.
10. బాదవత్ జవార్‌లాల్ నాయక్
11. మెగావత్ గోవింద్ నాయక్ (టీచర్)
12. చౌహాన్ దేవేందర్ నాయక్ (సర్పంచ్)

ఈ పుస్తకం రాయడానికి నా స్నేహితులు ఎంతో ప్రోత్సహించారు. వారికి నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు.

మెగావత్ అలేక్య, మెగావత్ దిద్య, బాదవత్ వనిత, దేవసోత్ లత, ధారవత్ సోని, పాల్యా కార్తీక.

ప్రస్తుతం అభివృద్ధి పేరుతో నా బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, భాషా కనుమరుగవుతుంది. మన సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవడం మనందరి బాధ్యత.

**"బంజార జనుల కోసం గొంతెత్తి పాడగలను, అక్షరాలతో నాట్యం చేయించగలను".**

– అర్చన బాదవత్

❖ ❖ ❖

## About the Author



Archana Badavath is from Madhul Thanda, Dharpally Mandal. She finished her SSC from Hamsavahini Vidyanikethan, Dharpally and Intermediate from TSWRJC, Borlam, Banswada. She is currently pursuing BA III year at TSWRDC, Nizamabad. Her parents are Gajanlal and Susheela Badavath. She is interested in researching the stories from the past that are not in the limelight. She is inspired by real story of Suradhadha towards whom she carries lot of admiration. Her reverence for such a great personality made her to go back into the past and look for the history of Suradhadha. This work is undoubtedly an accomplishment of the young author as it reflects the celebrations of Suradhadha that take place once in an year; making every corner of the village filled with the fragrance of sandal wood, every street lit with prism of bright light during the dark nights of Dussehra and also every home carrying beliefs and rhythmic songs being sung for Suradadha. The real story of Suradadha remains a mystery to the real world and Archana boldly attempts to re-tell the story in her own words. Suradhadha is an optimistic and truthful man and his preachings continue to grow in the hearts of villagers. Archana carries a special interest on Banjara tradition, art and culture. This book is her small attempt to introduce Suradadha to the current world and to the future generations as well.

SCHOOL OF
EMERGING WRITERS
www.schoolofemergingwriters.com